ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 31 ఆగస్టు 2017

సీపీఎస్.. నో

- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుకు మూకుమ్మడి ఆందోళన
- రేపు ఉద్యోగుల సామూహిక సెలవు
- జేఏసీ ఆధ్వర్యంలో విస్తృత పోరాటానికి సమాయత్తం



సీపీఎస్ రద్దు కోరుతూ ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

8

మరోసారి మనమే ప్రథమం

- నిన్నటి వరకు 470 ప్రసవాలు
- తన రికార్డులను తానే తిరగరాస్తున్న భద్రాద్రి వైద్యశాల

16

పోడుగోస తీరేనా..?

- నిత్యం ఘర్షణల్లో పోడు రైతులు, అటవీ సిబ్బంది
- ధ్వంసమవుతున్న అడవులు.. కనుమరుగవుతున్న వన్యప్రాణులు
- ఏజెన్సీ రైతులకు ఊరట లభించేనా...?
- నేడు ఇల్లెందులో ముగ్గురు మంత్రుల పర్యటన



అటవీశాఖ ట్రెంచ్ పనులను అడ్డుకున్న పోడురైతులు(ఫైల్)

11



హైవేగా మారనున్న కొత్తగూడెంలోని ఇల్లెందు 'క్రాస్‌రోడ్డు' రహదారి ఇదే..

ప్రగతి బాట..

- జాతీయ రహదారులుగా.. పలు రాష్ట్రీయ రహదారులు
- పచ్చజెండా ఊపిన కేంద్రం .. విస్తరణకు వడివడిగా అడుగులు
- నూతన చట్టం ప్రకారం ప్రక్రియ నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం కసరత్తు

11

సాగునీటి ప్రాజెక్టుల తర్వాత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలోనే పలు రాష్ట్రీయ రహదారులకు.. 'జాతీయ' శోభను తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కావాల్సినన్ని నిధులను రప్పించేందుకు కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే జిల్లాలోని పలు రాష్ట్రీయ రహదారులను.. జాతీయ రహదారులుగా విస్తరించేందుకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. సారపాక నుంచి ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ వరకు, కొత్తగూడెం ఇల్లెందు క్రాస్‌రోడ్డునుంచి హైదరాబాద్ ఓఆర్ఆర్‌మీదుగా ఓ రహదారి, సూర్యాపేట నుంచి అశ్వారావుపేట మీదుగా ఏపీలోని రాజమండ్రి వరకు, భద్రాచలం నుంచి జంగారెడ్డిగూడెం, దేవరపల్లివరకు రహదారుల విస్తరణకు నిధులు మంజూరయ్యాయి. ఇవన్నీ పూర్తయితే.. జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడనుంది.

-ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం



అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి, చిత్రంలో ఇరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ ఝా

'స్థానికా'నికి సమాయత్తం కావాలి

- ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు కృషి చేయాలి
- అవినీతి, అక్రమాలపై ఉక్కుపాదం మోపాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి
- ఖమ్మంలో ఇరుజిల్లాల అధికారులతో సమీక్ష

7

గ్రూప్- 4, క్లాస్- 4 ఉద్యోగాలలో
దివ్యాంగుల నియామకానికి నోటిఫికేషన్



ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: ఉమ్మడి జిల్లాల (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం)తోపాటు గార్ల, బయ్యారం, వాజేడు, వెంకటాపురానికి చెందిన దివ్యాంగుల (అంధులు, బధిరులు, శారీరక) కోసం రిజర్వు చేయబడిన గ్రూప్ -4, క్లాస్ -4 ఉద్యోగాల నియామకానికి ప్రత్యేక నోటిఫికేషన్ జారీచేసినట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి బి. ఝాన్సీ లక్ష్మీబాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-4 నుంచి టైపిస్ట్, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ స్టెనో, ఎంసీహెచ్ఎ (స్త్రీ), లైబ్రేరియన్ కేటాయించామన్నారు. క్లాస్ -4నుంచి ఆఫీస్ సబార్డినేట్, ఫిషర్‌మెన్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు, అర్హత, వయస్సు, ఇతర నిబంధనలకు www.khammam.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడాలని వివరించారు. జిల్లాకు చెందిన దివ్యాంగులు జిల్లా సంక్షేమ శాఖాధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమశాఖలలో అర్హతగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జయవిఘ్నశిలతో ఎనిమిది విఘ్నాలు



బోనకల్: జయవిఘ్నశిల అనేది పురాణాల ప్రకారం విశుక్రుడు మనుషులపై ప్రయోగిస్తాడు. దీని ద్వారా ఎనిమిది రకాల దుష్టశక్తులు ఆవహిస్తాయి. అవి 1. అలసట, సోమరితనం 2.దీన(దీనత్వం) 3. కృపన (బేలతనం) 4. నిద్ర 5.తంద్ర(కునికిపాట్లు) 6.క్లీబా (కర్తవ్యాన్ని మరవడం) 7.ప్రమీలిక (సంకోచించడం) 8.నిరంహకార(నిరుత్సాహం) ఈ శక్తులను జయించే దైవమే విఘ్నేశ్వరుడు. కావున వినాయకుడిని ఆరాధించడం వల్ల పై శక్తులు మానవుల దరి చేరవు. ఇదే విఘ్నేశ్వర ఆర్చనలోని పరమార్థం. సాధారణంగా ప్రతీ రోజు గణనాథుణ్ని పూజిస్తే ఎలాంటి చెడు ఫలితాలు జరగవు. అంతా మంచే జరుగుతుంది. హిందువులు ఇళ్లలో ఏ శుభ కార్యం ప్రారంభించినా, ఏ దేవుడి పూజ చేసినా, వ్రతం ప్రారంభించినా తొలుగ వినాయకుడిని స్తుతిస్తారు. ఆయన పూజ చేశాకే మిగతా పనులు ప్రారంభిస్తారు. దీన్ని బట్టి ఆయనకు ఉన్న శక్తిని అర్థం చేసుకోవచ్చు.



రాజేశ్వరశర్మ సిద్ధాంతి, బోనకల్

ఆసక్తి ఉంటే దేనిలోనైనా రాణించవచ్చు

ఘంటసాల మార్తాండ నర్సింహం, సింగరేణి గణాంకాల ఉద్యోగి, కొత్తగూడెం

- కొత్తగూడెం అర్బన్





ఆసక్తి ఉంటే దేనిలోనైనా రాణించడానికి అవకాశం వీలుంటుంది. సామాజిక సేవా దృక్పథాన్ని అదృష్టంగా భావించాలని హోమియో వైద్యులు, యోగ అధ్యాపకులు ఘంటసాల మార్తాండ నర్సింహం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆయన వృత్తి సింగరేణిలోని గణాంకాల విభాగంలో ఉద్యోగం చేస్తూ ఖాళీ సమయంలో తాను తరతరాలుగా నేర్చుకున్న హోమియో వైద్యం చేస్తున్నారు. యోగ గురువుగా సుపరిచితుడైన ఆయనను 'ఆంధ్రజ్యోతి' పలుకరించగా ఆత్మీయంగా ముచ్చటించారు.

వారసత్వంగా వైద్యం..

దశాబ్దాలుగా వారసత్వంగా సంక్రమించిన హోమియో వైద్యం..నేనూ చేస్తున్నా. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో నన్ను వైద్యుడిగా గుర్తుపడతారు. మా తాతగారు, నాన్నగారు హోమియో కళాశాలలో అధ్యాపకుల., వారి నుంచి నేర్చుకున్న వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నా. వైద్యంతో వ్యాపారం చేస్తే అది సేవ కానేకాదు.

చదివింది టీచర్ కోర్సు..

ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెడన మా సొంతూరు. అక్కడే 10వ తరగతి వరకు చదివా. ఇంటర్మీడియట్, బీఎస్సీ, బీఈడీ బందరులో పూర్తిచేశా. మరోవైపు హోమియో విద్య నేర్చుకుంటూ మరో వైపు యోగలో ప్రావీణ్యత సాధించా. కృష్ణా జిల్లాలో ఉపాధ్యాయుడిగా పనిచేసి, తర్వాత సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరా.

పలు రకాలుగా సేవలు

అల్లోపతి, ఆయుర్వేదం, యునాని, హోమియో రకాల్లో వైద్యం చేస్తుంటా. రోగి శరీరాన్ని బట్టి వైద్యం ఉంటుంది. ప్రాణిక్ హీలింగ్, ఆక్యుప్రెషర్ చేస్తుంటా. ప్రాణిక్ హీలింగ్ పాత విధానమైనా.. దాని ద్వారా శరీరంలోని నెగెటివ్ ఎనర్జీని బయటికి వీలవుతుంది. మానసికంగాను, శారీరకంగాను రోగికి సేవలందిస్తే తొందరగా ఉపశమనం పొందడానికి వీలు కలుగుతుంది.

వైద్యం - వ్యాపారం కారాదు....

వైద్యులకు వ్యాపార దృక్పథం ఉండొద్దు. రోగిని పూర్తిగా అర్థం చేసుకునే తత్వం ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. అయితే ప్రతి వ్యక్తి వైద్యులు కాలేరు. ఆహారపు అలవాట్లు, జీవన శైలి, పాజిటివ్ ఆలోచన రోగికి వివరించాలి. తన మీద తనకు నమ్మకం కలిగించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతుడవుతాడు.

చదువు నేర్చుకుంటున్న పల్లె మహిళలు
ఓనమాల నుంచి సంతకాల వరకు
వేలి ముద్రలకిక చెల్లుచీటీ





ఇంతులు.. అక్షర కాంతులు

● సత్తుపల్లి/వేంసూరు

చదువు విలువ తెలియని రోజులవి. చదువుకోకపోతే వచ్చే ఇబ్బందులు కూడా వారికి తెలియదు. కాని కాలం గడుస్తూ వయస్సు పెరుగుతున్న సమయంలో చదువు విలువ తెలిసింది. చదువుకుందామంటే ఒక పక్క బాధ్యతలు పెరిగిపోయి మరో పక్క చదువుకోవాలంటే వయస్సురీత్యా బిడియం దీంతో సంతకం చేయలేని స్థితి ఒకవైపు. వేలి ముద్ర వేయాల్సి రావటంతో పది మందిలో తలొంపులు మరోవైపు. ఈ నేపథ్యంలో తమ గ్రామంలో ఇంటికి సమీపంలో ప్రారంభించిన సాక్షరభారత్ కేంద్రాల్లో చదువు నేర్పుతున్నారని తెలిసి అక్షరాలు నేర్చుకొని అక్షరంతో పరిచయం లేని స్థితి నుంచి ప్రస్తుతం చదవటం, రాయగలిగిన స్థాయికి చేరిన వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సాక్షరభారత్ కేంద్రాల్లో చదువు నేర్చుకొని ప్రస్తుతం వారు సమాజంలో తలెత్తుకొని తిరగ్గలిగే స్థాయికి చేరుకున్నారు.

మహిళలు అక్షరాలు దిద్దుతున్నారు. పలకపై ఓనమాలు నేర్చుకుంటూ సంతకాలు పెడుతున్నారు. నలుగురిలోకి వెళ్లినప్పుడు, రేషన్ బియ్యం తీసుకునేసమయంలో ఓటు వినియోగించుకునే సందర్భంలో గర్వంగా సంతకాలు పెడుతున్నారు. చదువుకుంటూ వారి ఇంటికి వెలుగులు తెస్తున్నారు.గతంలో అనేక సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే తలంపుతో అక్షరదీపం, వయోజన విద్య తదితర పథకాలను ఆమలు చేసింది. ఆ తరువాత 2010 నుంచి సాక్షరభారత్‌ను ప్రారంభించి దీని ద్వారా గ్రామాల్లో రెండు చొప్పున కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముందుగా నిరక్షరాస్యులను గుర్తించారు. వారిని దశలవారీగాఅక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. గ్రామ కో-ఆర్డినేటర్లు నిరక్షరాస్యులకు సాయంత్రం ఏడు నుంచి తొమ్మిది గంటల వరకూ అక్షరాలు నేర్పిస్తారు. వేలి ముద్రలు వేసే వారు సాక్షరభారత్ కేంద్రాల్లో అక్షరాలు నేర్చుకొని చదవటం, రాయటం వరకూ చేరుకున్నవారు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నారు. సత్తుపల్లి మండలం గంగారం సంసద్ ఆదర్శ్ గ్రామం కావటంతో ఆ గ్రామంలో అత్యధికంగా 54 కేంద్రాల ద్వారా అక్షరాస్యులు గా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టారు. గంగారంలో రికార్డు స్థాయిలో 1,070 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ గ్రామం నుంచి అతి తక్కువ సమయంలో చదవటం, రాయటం నేర్చుకున్న గంగారం గ్రామానికి చెందిన మానికల సత్యనారాయణ రెండేళ్ల క్రితం రాష్ట్రపతి సమావేశానికి హాజరయ్యారు.

చిన్నతనంలో పాఠశాలకు వెళ్లలేదు
-బెజవాడ లక్ష్మి, గంగారం



చిన్నతనంలో పాఠశాలకు వెళ్లలేదు. పెళ్లై అత్తారింటికి వచ్చిన తర్వాత సాక్షరత భారత్‌లో విద్యాభ్యాసం గురించి తెలుసుకొని ఇక్కడ చదువుకున్నాను. అక్షరం ముక్క రాని నేను వయోజన విద్య ద్వారా సంతకం నేర్చుకున్నాను.

ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమయ్యా
-బి.రాణి, గంగారం



చిన్నతనంలో ఆర్థిక ఇబ్బందులు నా తల్లిదండ్రులు బడికి పంపలేదు. పెళ్లైన తర్వాత అందరూ చదువుకోవడం చూసి నాకు చదువుకోవాలనిపించింది. దీంతో గ్రామంలోని సాక్షర భారత్ కేంద్రానికి వెళ్లి అక్షరాలు నేర్చుకున్నాను.

వయోజన కేంద్రంలో సంతకం నేర్చుకున్నా
దానే శాంతమ్మ, మర్లపాడు, వేంసూరు



సాక్షరభారత్ కేంద్రాల్లో అక్షరాలు నేర్చుకున్నా. పేరు రాయడం, చదవడం, వార్తా పత్రికలు చదవగలుతున్నాను. బాల్యంలో చదువుకోకుండా తప్పుచేశా. కేంద్రాల్లో విద్యను అభ్యసించడం ఆనందంగా ఉంది.

ఊరి పేర్లు చదవడం, రాయడం వచ్చింది
వనపర్ల డేజమ్మ, వేంసూరు



సాక్షరభారత్ కేంద్రాల్లో చదివే అవకాశం లభించింది. గతంలో ఊరి ప్రయాణాలు చేసేటప్పుడు పక్కనున్న వారిని అడిగి ఏ బస్సు ఎటు పోతుందో తెలుసుకునే దాన్ని. ప్రస్తుతం నేనే పక్కవారికి చెబుతున్నా.

5,205మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం
-డి.రమేష్, సాక్షర భారత్ కోఆర్డినేటర్, వేంసూరు



మండలంలో 2010లో మొత్తం 12వేలకు పైగా నిరక్షరాస్యులను గుర్తించాం. 5,205 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం., రానున్న కాలంలో మండలంలో నూరుశాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేస్తున్నాం. మండలంలోని 19 పంచాయితీల్లో 38 గ్రామ కో ఆర్డినేటర్లను నియమించి వయోజనులకు విద్యను అందిస్తున్నాం.

రాష్ట్రపతి సమావేశానికి వెళ్లా
మానికల సత్యనారాయణ, బి.గంగారం



ఆదర్శ సంసద్ గ్రామం గంగారం నుంచి ఖమ్మం జిల్లా తరపున ఎంపికచేసి రాష్ట్రపతి సమావేశానికి పంపారు. ఈ సమావేశానికి హాజరు కావటం సంతోషంగా ఉంది. చదవడం, రాయడం రాని నాకు వయోజనవిద్య ద్వారా ఓనమాలు నేర్చుకొని గర్వంగా నలుగురిలో తలెత్తుకుని తిరుగుతున్నాను.

నూరుశాతం అక్షరాస్యత సాధిస్తాం
పి.హరిబాబు, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్, సత్తుపల్లి



సత్తుపల్లి మండలంలో నాలుగు వేలకు పైగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం. మండలంలో నూరుశాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. ఇప్పటికే గంగారం గ్రామంలో నూరు శాతం అక్షరాస్యతను సాధించాం. అన్ని గ్రామాల్లో నిరక్షరాస్యులు లేకుండా చేసి మండలాన్ని ఆదర్శంగా నిలుపుతాం.

మినీ లోకం



మొద్దులగూడెంలో డెంగ్యూ జ్వరాలు

- ఐదు కేసుల నమోదు
- ఆందోళనలో ఆదివాసీలు
- గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు

జూలూరుపాడు: మండలంలోని అనంతారం పంచాయతీ పరిధిలో గల మొద్దులగూడెంలో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇప్పటికే గ్రామంలో ఐదు కేసులు నమోదు కావడంతో ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో అనేక మందికి జ్వరాలు సోకడంతో బుధవారం గ్రామంలో వైద్య సిబ్బంది పర్యటించారు జ్వర పీడితుల వివరాలు తెలుసుకున్నారు. డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్న వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. స్థానిక పాఠశాల ఆవరణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పది రోజుల వ్యవధిలోనే గ్రామంలో ఐదు డెంగ్యూ కేసులు నమోదు అయినట్లు వైద్య సిబ్బంది చెపుతుండడంతో ఆదివాసీలు భయాందోళన గురవుతున్నారు. పది రోజుల క్రితం గుంపెన రామస్వామికి జ్వరం సోకడంతో కొత్తగూడెంలో పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ జ్వరం ఉన్నట్లు నిర్ధారణ కావడంతో కొత్తగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. డెంగ్యూ కేసు నమోదు కావడంతో ఈ నెల 25న గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 13మంది జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించి కొత్తగూడెంలోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపారు. వారిలో తెల్లం కనకమ్మ, దొడ్డ సందీప్, చిమట నాగేస్, పూనెం రాధాకృష్ణలకు డెంగ్యూ జ్వరం ఉన్నట్లు నిర్ధారించారు. వీరిలో నగేష్ కొత్తగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందారు. మిగిలిన వారు జూలూరుపాడులోని పీహెచ్‌సీలో చికిత్స పొందగా ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగు పడినట్లు సిబ్బంది చెపుతున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు, దోమల మందును పిచికారి చేసినప్పటికి జ్వరాలు అదుపులోకి రాకపోవడంతో వైద్య సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు గీతా, సీహెచ్‌వో పాపయ్య, హెల్త్ సూపర్ వైజర్ సుభద్ర, ఏఎన్ఎంలు శ్రీలత, వెంకటముత్యం, ఆదిలక్ష్మీ పాల్గొన్నారు.




జ్వరంతో బాధపడుతున్న మహిళ, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న దృశ్యం

సతీష్ మృతదేహంతో రాస్తారోకో

- దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



దోషులను శిక్షించాలని రాస్తారోకో చేస్తున్న బంధువులు

ములకలపల్లి: కూలీ పనికోసం మహారాష్ట్ర వెళ్లి మృతి చెందిన సంగెం సతీష్ మృతదేహంతో బుధవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. రాజుపేటకు చెందిన ఇద్దరు, కూలీ పని కోసం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఈనెల 7న సతీష్‌ను కూలీపనులకు తీసుకెళ్లటం తెలిసిందే.కుమారుడు కనిపించకపోవటంతో కుటుంబసభ్యులు, బంధువులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. వారు అక్కడి పోలీసులతో మాట్లాడి కేసు వివరాలు తెలుసుకుని బుధవారం సతీష్ మృతదేహాన్ని ములకలపల్లికి రప్పించారు. ప్రత్యేక అంబులెన్స్‌లో మృతదేహం ములకలపల్లికి చేరుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు శవాన్ని దించనీయకుండా అడ్డుకున్నారు. అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి సతీష్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో అశ్వారావుపేట సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో పాల్వంచ రూరల్ఎస్ఐ బి.సత్యనారాయణ, బూర్గంపాడు ఎస్ఐ ఉదయ్ కిరణ్ కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఇరువర్గాలను చర్చించి సమస్య శాంతియుతంగా పరిష్కరించుకోవాలనిసూచించారు. మృతుడి కుటుంబానికి రూ.1.25లక్షలు చెల్లించేటట్టుగా రాజుపేటకు చెందిన బండారి రవి, వల్లెపు మహేష్ అంగీకరించారు. దీంతో గొడవ చివరకు శాంతియుతంగా సర్దుమణిగింది. దహన కార్యక్రమాలు నిర్వహించారు.

'భగీరథ' పనుల్లో ఇద్దరికి గాయాలు



కాల్వలో ఇరుక్కుపోయిన వెంకన్నను బయటకు తీస్తున్న దృశ్యం

టేకులపల్లి: మిషన్ భగీరథ పనుల్లో సైడుకాల్వ కూలీ ఇద్దరు కూలీలకు గాయాలయ్యాయి.ఈ సంఘటన టేకులపల్లి మండల కేంద్రంలో బుధవారం జరిగింది. సైడుకాల్వ తొలగించే పనులు నిర్వహిస్తున్న కూలీలు బేతంపూడికి చెందిన మందపురి వెంకన్న, బానోతు వీరన్నలకు గాయాలయ్యాయి. ఇల్లెందు-కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కన మండల కేంద్రంలోని బోడురోడ్డు సెంటర్ నుంచి బస్‌స్టాండ్ సెంటర్ వైపు సైడుకాల్వ ప్రక్కన మిషన్ భగీరథ పైపులైన్ల నిర్మాణం పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం జేసీబీ యంత్రాలతో కాల్వలను తీస్తుండగా ప్రక్కనే ఉన్న సైడుకాల్వ ఒక పక్క కూలిపోయింది. మండలంలోని బేతంపూడి గ్రామానికి చెందిన కూలీలు వెంకన్న, వీరన్న బుధవారం సైడుకాల్వలో కూలిన ఇటుకలను తొలగిస్తున్నారు. ఇదే సమయంలో మరోవైపు కాల్వ ఇటుకలు పనులు నిర్వహిస్తున్న కూలీలపై కుప్పకూలిపోయాయి. కూలుతున్న విషయాన్ని గ్రహించిన వీరన్న తప్పించుకుంటుండగా స్వల్పగాయాలతో బయటపడ్డారు. వెంకన్న కాల్వలో ఇటుకల క్రింద కూరుకు పోయాడు. గ్రామస్థులు, జేసీబీ సహాయంతో వెంన్నపై పడిపోయిన ఇటు కలు, మట్టిని తొలగించి బయటకు తీశారు. చికిత్స కోసం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా పనులు నిర్వహించడం వల్లనే ప్రమాదం సంభవించినట్టు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

రేపు జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు

కొత్తగూడెంటౌన్: ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అథ్లెటిక్స్ జట్ల ఎంపికలు జరుగుతాయనిఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కొత్తగూడెం ప్రగతిమైదానంలో పురుషులు, మహిళలకు 100, 200, 400, 800, 1500 మీటర్లు, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌ల్లో పోటీలు నిర్వహిస్తారన్నారు. ప్రతిభచూపిన వారిని సెప్టెంబర్ 3న జీఎంసీ బాలయోగి అథ్లెటిక్స్ స్టేడియం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఎంపికలకు పంపుతామని తెలిపారు. రెండు జిల్లాల్లో ప్రతిభగల అథ్లెటిక్స్ 1న ఉదయం 8గంటలకు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాల కోసం ప్రగతిమైదానంలో జిల్లాఅథ్లెటిక్స్ అసోసియేషన్ బి. హన్మంతరావు 7207402792 ను సంప్రదించాలని తెలిపారు.

యర్రగుంట ఆసుపత్రి రికార్డుల పరిశీలన

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని యర్రగుంట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి దయానంద స్వామి సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. గ్రామాలలో జ్వరాల తీవ్రతను వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. యర్రగుంట వైద్యసిబ్బంది అన్నపురెడ్డిపల్లిలో ఇంటింటి సర్వే చేసి రోగులనుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పరిశరాల పరిశుభ్రతను వ్యక్తిగత శుభ్రతను గురించి వివరించారు.

కోనేరు సేవలు చిరస్మరణీయం

- కొత్తగూడెంలో జయంతివేడుకలు
- అన్నదానం, రక్తదాన కార్యక్రమాలు




కేక్ కట్‌చేస్తున్న కోనేరు చిన్ని, రక్తదాన శిబిరంలో పాల్గొన్నదృశ్యం

కొత్తగూడెంటౌన్: దివంగత కోనేరు నాగేశ్వరరావు సేవలు చిరస్మరణీయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనేరు సత్యనారాయణ (చిన్ని)అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో దివంగత మాజీమంత్రి కోనేరు నాగేశ్వరరావు 81వ జయంతిని నిర్వహించారు. స్థానిక భజన మందిరం రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద అభిమానులు, కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కోనేరు చిన్ని మాట్లాడారు. దివంగత కోనేరు నాగేశ్వరరావు శాసన సభ్యుడిగా పని చేసిన కాలంలో ప్రతి వార్డులో సీసీ రోడ్లు, విద్యుత్ సౌకర్యం, మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిం చారని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టీడీపీ పార్టీని బలమైన శక్తిగా రూపొందించిన ఘనత కోనేరు కృషి ఫలితమేనన్నారు. అనంతరం 81కేజీల కేకును కట్‌చేసి అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు కోనేరు పూర్ణ చందర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, నాయకులు కంచర్ల గోపాలకృష్ణ, తిరుపతి రావు, గుగులోతు కృష్ణ, జి. కృష్ణారావు, రామ్మూర్తి నాయుడు, స్టీవెన్, సిరిమల్లే కుమారస్వామి, నేతల రత్నమణి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అభినవ్, రవి, సర్వర్ పాషా, బిక్కులాల్, కొమరయ్య, గుంటి రాంచందర్, ఉపేందర్ పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

గుండాల: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం గుండాలలో పలు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ఎంఈవోకు వినతి పత్రం ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రాంబాబు, రాజు, చాట్ల శ్రీనివాస్, సరియా, పగడయ్య తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర అర్జున్‌రెడ్డి
- సీతారామ ఆనందోబ్రహ్మ

బూర్గంపాడు మండల అధికారుల సమాచారం

తహసీల్దారు	: 9701346978
ఎంపీడీవో	: 9440906945
ఎంఈవో	: 9848483340
పాల్వంచ సీఐ	: 9440795373
ఎక్సైజు సీఐ	: 9440902683
ఎస్సై	: 9440795316
సీడీపీవో	: 7095556815
వ్యవసాయాధికారి	: 7288894257
విద్యుత్తు ఏఈ	: 9440811565
అటవీశాఖ డిప్యూటీ రేంజర్	: 9000103291
ఈజీఎస్ ఏపీవో	: 7095502039
మండల ఏఈ	: 9440766147
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	: 7995660302

ప్రజలకు అందుబాటులో ఉండాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు: టీఆర్ఎస్ శ్రేణులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక కిన్నెర కళ్యాణమండపంలో జరిగిన టీఆర్ఎస్ నియో

టీఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే పాయం

జకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా.. ఎన్నడూలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు జరుగుతోందని పాయం అన్నారు.

రైతన్న మేలుకోసమే సమన్వయ కమిటీలు

రాష్ట్రంలోని రైతుల మేలు కోసమే సీఎం కేసీఆర్ రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారని ఎమ్మెల్యే తెలిపారు. కమిటీల ద్వారా నిజమైన రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కమిటీలో 33 శాతం మహిళలకు ప్రాధాన్యం కల్పించడం కూడా శుభ పరిణామమన్నారు. సెప్టెంబరు 1 నుంచి తొమ్మిదో తేదీ వరకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. సమావేశంలో మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, గుం డాల, ఆళ్లపల్లి, కరకగూడెం మండలాల అధ్యక్షులు లక్ష్మీరెడ్డి, కృష్ణార్జున్, శ్రీనివాసరెడ్డి, భాస్కర్, భాస్కర్, సాంబ, అశ్వాపు రం జడ్పీటీసీ సభ్యురాలు లత, బూర్గంపాడు జడ్పీటీసీ సభ్యు డు గాంధీ, ఎంపీపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి



సమావేశానికి హాజరైన వారు

తుమ్మలను కలిసిన టీఆర్ఎస్ నేతలు

ఆళ్లపల్లి: ఇటీవల అనారోగ్యానికి గురైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీఆర్ఎస్ మండల నేతలు కలిసి, ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. మండల నాయకులు ఎండీ అతహర్, ఎండీ అంజద్, సురేందర్ బుధవారం హైద్రాబాద్‌లో తుమ్మలను కలిశారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను తుమ్మలకు నేతలు వివరించారు. త్వరలో మండలానికి రావాలని కోరారు.



తుమ్మలతో టీఆర్ఎస్ నేతలు

అంగన్‌వాడీ టీచర్, ఆయాకు మెమో...

కరకగూడెం: మండల కేంద్రంలోని కరకగూడెం-1 అంగన్‌వాడీ కేంద్రం టీచర్, ఆయాలకు బుధవారం సీడీపీవో మెమో జారీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే.. చర్యలు తప్పవని ఆమె వారిని హెచ్చరించారు. ఈ నెల 25న కేంద్రం మూసి వేసిన విషయమై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. బుధవారం కేంద్రాన్ని తనిఖీ చేసి.. సిబ్బందితో మాట్లాడారు. కేంద్రాల నిర్వహణలో అలసత్వాన్ని క్షమించేది లేదని, తప్పక కేద్రాలు తెరవాలని ఆదేశించారు.

భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలి: ఎంపీపీ



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

అశ్వాపురం: క్రీడలతో విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎంపీపీ అధ్యక్షుడు కొల్లు మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మల్లెలమడుగు జడ్పీ హైస్కూల్లో మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి.. మాట్లాడారు. క్రీడలు, స్నేహ, సౌభ్రాతృత్వాలను పెంపొందించచడంతో పాటు మానసికోల్లాసానికి కలిగిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు గురువారం ముగియనున్నాయి. కార్యక్రమంలో ఎంపీడీవో జి.శ్రీదేవి, ఎంఈవో రమణ, మల్లెలమడుగు సర్పంచ్ మల్లీశ్వరి, ఎంపీటీసీ బలరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భూలక్ష్మి పాల్గొన్నారు.

మణుగూరులో వినాయక నిమజ్జన సందడి



కోలాటమాడుతున్న మహిళలు



ఊరేగింపులో యువతులు

మణుగూరు: మణుగూరు పట్టణంలో బుధవారం వినాయక విగ్రహాల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో టీడీపీ సెంటర్, మేదర బస్తీ, సినిమాహాల్ సెంటర్, ఇందిరానగర్, ఆదర్శనగర్, సమితిసింగారం, అశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లోని విగ్రహాలను నిమజ్జనం చేశారు. తొలుత మండపాల వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమాల్లో యువత, భక్తులు రంగులు పూసుకుంటూ... డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యాలు చేయడం, కోలాట నృత్యాలు అందరినీ ఆకర్షించాయి. నిమజ్జనాల సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయి: ఎమ్మెల్యే

మణుగూరు: క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు స్నేహభావాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను మణుగూరు జడ్పీ కో-ఎడ్యుకేషన్ పాఠశాలలో ఆయన ప్రారంభించారు. క్రీడాకారులు గెలుపు.. ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా.. క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. విద్యార్థులు మండల స్థాయి క్రీడల్లో రాణించి.. జోనల్ స్థాయి, జిల్లా స్థాయికి వెళ్లి... మంచి పేరు తేవాలన్నారు. అనంతరం విద్యార్థులు క్రీడా ప్రదర్శన నిర్వహించారు. మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలకు 18 పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో మణుగూరు ఎంపీపీ అధ్యక్షురాలు చిడెం అంజమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు పాల్వంచ దుర్గ, సర్పంచ్ బచ్చల భారతి, ఎస్ఎంసీ చైర్మన్‌లు, సభ్యులు, హెచ్ఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

ఐద్వా మండల కమిటీ ఎన్నిక



దుమ్ముగూడెం: ఐద్వా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఇక్కడ జరిగిన సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులుగా మర్మం సుజాత, సరియం రాజమ్మను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

చర్ల అధికారుల సమాచారం

తహసీల్దార్	9701346984
ఎంపీడీవో	9440906954
ఎస్ఐ	9440795325
ఏవో	7288894264
అటవీశాఖాధికారి	9440810348
పశువైద్యాధికారి	8790997837
సీడీపీవో	9951629372
చర్ల పీహెచ్‌సీ	9441732943
సత్యనారాయణపురం పీహెచ్‌సీ	8885643395
వెలుగు ఏపీఎం	9704789732
ఏపీవో	7095502044
తాలిపేరు ఈఈ	9908734734
తాలిపేరు డ్యాం ఇన్‌చార్జ్ డీఈ	7075238444
జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్	9490773211
ఎంఈవో	9866706893

భద్రాద్రిలో కేజీబీవీ ఏర్పాటుకు..

మార్గం సుగమం

సిబ్బంది నియామకం పూర్తి ● అడ్డంకులను అధిగమించిన అధికారులు



కేజీబీవీ ఏర్పాటుపై చర్చిస్తున్న అధికారులు

భద్రాచలం: భద్రాచలంలోని జిల్లాపరిషత్ బాలికల పాఠశాల ప్రాంగణంలో కస్తూర్బా (కేజీబీవీ) బాలికల విద్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. ఇటీవల భద్రాచలానికి 6,7 తరగతులు ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించేందుకు కేజీబీవీ మంజూరైంది. ఇందుకోసం తాత్కాలికంగా జిల్లాపరిషత్ బాలికల పాఠశాల ప్రాంగణంలోని భవనాన్ని అధికారులు ఎంపిక చేశారు. ఈ క్రమంలో ఈ విద్యాలయాన్ని జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటుకు స్థానికంగా అవాంతరాలు ఎదురయ్యాయి. కాగా ఈ విషయమై ఎంఈవో వెంకటేశ్వరరావు, లైజన్ ఆఫీసర్ రాజా శ్రీనివాస్‌లు చొరవ తీసుకొని ప్రధానోపాధ్యాయురాలు పద్మ సమక్షంలో బుధవారం సంబంధిత విద్యా కమిటీ చైర్‌పర్సన్, సభ్యులకు నచ్చజెప్పగా వారు ఇందుకు సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలో కేజీబీవీ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. ఇదిలా ఉండగా సుమారు రూ.2.75 కోట్లతో ఈ విద్యాలయాన్ని త్వరలో నిర్మించేందుకు స్థల సేకరణపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. ఆరుగురు సీఆర్టీలను, ఒక స్పెషల్ ఆఫీసర్‌ను విద్యాశాఖ అధికారులు ఇప్పటికే నియమించారు. ఈ విద్యాలయం లో డ్రాపవుట్స్ విద్యార్థులను గుర్తించి 6, 7 తరగతుల్లో ఆంగ్లమాధ్యమంలో బోధన చేయనున్నారు. పూర్తిస్థాయిలో పోషకాహారం అందిస్తామని అధికారులు చెపుతున్నారు.

గణనాథుడికి ఘన పూజలు

● 1008 ఉండ్రాళ్లతో నైవేద్యం ● ఆకట్టుకున్న దీపాలంకరణ



101 రకాల పిండివంటలతో నైవేద్యం పెడుతున్న దృశ్యం

భద్రాచలం: భద్రాచలంలో ఏర్పాటైన మండపాల్లో గణనాథుడికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆరోరోజైన బుధవారం పలుచోట్ల వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఇందిరా మార్కెట్‌లో వినాయక మండపంలో బుధవారం 1008 ఉండ్రాళ్లతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి రోజు స్వామివారికి మండపంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉండ్రాళ్లతో స్వామి వారి సేవ నిర్వహించామని కమిటీ సభ్యులు కంచర్ల సరోజిని, కొంజెర్ల రమణ, రేపాక రాంబాబు తెలిపారు. యూబీ రోడ్డులో ఏర్పాటుచేసిన మండపం వద్ద దీపాలతో మహిళలు శివలింగాకృతిని ఏర్పాటుచేశారు. చాంబర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో 101 రకాల ప్రసాదాలతో నైవేద్యం పెట్టారు.

వైభవంగా గణపతి ఊరేగింపు

కరకగూడెం: మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని బుధవారం అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి ముందు వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఉట్టికొటుట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



దీపాలను వెలిగిస్తున్న మహిళలు



పూజల్లో పాల్గొన్న భక్తులు



కరకగూడెంలో ఉట్టి కొడుతున్న యువకులు

రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారి ఆలయంలో స్వామి వారికి బుధవారం బేడా మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, ఆశీర్వచనం నిర్వహించారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నరసాపురంలో ట్రాక్టర్ అపహరణ

దుమ్ముగూడెం: మండల పరిధిలోని నరసాపురంలో మంగళవారం అర్ధరాత్రి కాటిబోయిన వెంకటేశ్వరరావు ట్రాక్టర్ అపహరణకు గురైంది. ఇంటి ముందు నిలిపి ఉంచిన ట్రాక్టర్‌ను చర్లవైపుకు తీసుకెళ్లినట్లు సంఘటనాస్థలంలో గుర్తులు కనబడుతున్నాయి. తమను వెంబడించకుండా ఉండేందుకు ఒక ప్రణాళిక ప్రకారం పక్కనే ఉన్న కారు టైర్లనుంచి గాలి తీసివేశారు.

గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు

చర్ల: చర్ల మండల పరిధిలోని తేగడ, సుందరయ్య కాలనీలో బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. తేగడలో మొబైల్ డాక్టర్ పర్నానాయక్ వైద్యశిభిరం నిర్వహించారు. జర్వరపీడితులను గుర్తించి మందులు అందజేశారు.

'ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలి'

భద్రాచలం: విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.దర్జన్ సూచించారు. బుధవారం ఆమె భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

మైనారిటీ సంఘం అధ్యక్షుడిగా రహీం

దుమ్ముగూడెం: టీఆర్ఎస్ అనుబంధ మండల ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షుడిగా ఎస్‌డీ రహీంను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, కణితి లక్ష్మణ్, నాయకులు శోభన్‌బాబు, రాముడు, సమ్మయ్య, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి పలువురు అభినందనలు తెలియజేశారు.

'కమిటీల్లోకి అన్నివర్గాలనూ తీసుకోవాలి'

సమగ్రసర్వే పేరిట రైతుకమిటీల ఏర్పాటులో అన్ని వర్గాలను పరిగణలోనికి తీసుకోవాలని తెలుగుదేశం మండల అధ్యక్షుడు దామోదరావు డిమాండ్ చేశారు. రైతుసంఘాలు, ప్రతిపక్షాలు, మేధావులతో కమిటీల ఏర్పాటుతో ఎంతో ప్రయోజనముంటుందని తెలిపారు. సమావేశంలో నాయకులు రవి, జెట్టి శ్రీను, చింతయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

ఎదురగుట్టల వద్ద మోటార్ సైకిల్, ఆర్టీసీ బస్ ఢీ

మృతుల్లో ఒకరు సూరవీడు పంచాయతీ గుమస్తా



ఘటన ప్రదేశంలో మృతదేహాలు

చర్ల: మోటార్‌సైకిల్, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరు చనిపోయారు. ఈ విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పరిధిలోని ఎదురు గుట్టల వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. చర్ల నుంచి సూరవీడు వెళ్తున్న మోటార్ సైకిల్ వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్‌టీసీబస్ ఢీ కొట్టుకోవడంతో మోటార్ సైకిల్ పై వెళ్తున్న వెంకటాపురం మండలం సూరవీడు గ్రామానికి చెందిన ఇద్దరు మృతి చెందారు. గ్రామానికి చెందిన కెక్కెం శివ (25) సూరవీడు పంచాయతీ గుమస్తాగా పనిచేస్తున్నాడు. బుధవారం బ్యాంకు పని నిమిత్తం చర్ల వచ్చాడు. అదేగ్రామానికి చెందిన ముక్కెర లక్ష్మణ రావు (50) కూలిప నులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అనారోగ్యంగా ఉండండతో ఉదయం చర్లకు వచ్చాడు. వైద్య పరీక్షలు చేయించుకుని సూరవీడు బయలు దేరాడు. కాగా ఇదే క్ర మంలో కెక్కెం శివ కలవడంతో ఆ మోటార్ సైకిల్‌పై ఇద్దరూ ఇంటికి బయలుదేరారు. మరో 10 నిమిషాల్లో సూరవీడు చేరుకుంటారు అనగా ఎదురు గుట్టల మలుపు వద్ద భద్రాచలం వెళ్తున్న ఆర్‌టీసీ బస్, మోటార్ సైకిల్ ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ఉన్న శివ, లక్ష్మణ రావు అక్కడి కక్కడే మృతి చెందారు. చర్ల ఎస్‌ఐ సత్యానారాయణ ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతుడు శివకి భార్య, రెండేళ్లకుమార్తె ఉన్నారు.లక్ష్మణరావుకి భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు.

రహదారిపై విచ్చలవిడిగా నిలిపిన లారీలు

పోలీసులు అద్దాలు ధ్వంసం చేశారని డ్రైవర్ల నిరసన



రోడ్డుపై నిలిపిన లారీలు

సారపాక: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ పీఎస్ పీడీ కర్మాగారానికి వచ్చే లారీలు రహదారిపై ఇష్టానుసారంగా నిలుపుతుండటంపై విమర్శలు వెల్లు వెత్తాయి. ఈ సమయంలో లారీలు రహదారిపై నిలిపి ఉండటం, మరో వైపు గణేష్ నిమజ్జనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వాహనాలు వచ్చే అవకాశం ఉండటంతో అక్కడికి చేరుకున్న బూర్గం పాడు పోలీసులు వాటిని అక్కడ నుంచి తరలించాలని హెచ్చరించినట్టు సమాచారం. ఈ క్రమంలో పలు లారీల అద్దాలను సైతం పోలీసులు ధ్వంసం చేశారని ఆరోపిస్తూ డ్రైవర్లు నిరసన తెలిపారు. తాము మణుగూరు క్రాసు రోడ్డు అటవీ ప్రాంతంలో నిలిపివేసిన లారీలపై పోలీసులు అద్దాలు ధ్వంసం చేశారని డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సారపాక ఐటీసీ కర్మాగారానికి రోజూ వందల సంఖ్యలో లారీలు వస్తూ పోతూ ఉన్న నేపథ్యంలో ఐటీసీ కర్మా గారానికి వచ్చిన లారీలు పార్కింగ్ చేసేందుకు లారీ యార్డు లేకపోవడం ఉన్న లారీ యార్డు వివాదాస్పదంగా ఉండటంతో వచ్చిన లారీలు రోడ్డుపైనే రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలో బుధవారం క్రాసు రోడ్డు అటవీ ప్రాంతంలో రోడ్డుపై ఉన్న లారీల అద్దాలు పోలీసులు ధ్వంసం చేసినట్లు లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయం వాట్సప్‌లో హల్‌చల్ చేయడంతో వివాదాస్పదమైంది. ఈవిషయంపై బూర్గంపాడు ఎస్‌ఐ గుర్రం ఉదయ్‌కిరణ్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా గణేష్ నిమజ్జన పార్కింగ్ ఏర్పాట్లలో భాగంగా బందోబస్తును పరిశీలన సమయంలో జాతీయ రహదారిపై రెండు లారీలు నిలిపి ఉన్నాయన్నారు. డ్రైవరును పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి చేసి మరోసారి పార్కింగ్ చేస్తే అపరాధ రుసుం వేస్తామని, అనంతరం కేసు నమోదు చేస్తామని హెచ్చరించామన్నారు. అంతే కానీ తాము రోడ్డుపై ఉన్న ఏ ఒక్క లారీ అద్దాలు కూడా ధ్వంసం చేయలేదని తెలిపారు.

అశ్వారావుపేట మీదుగా గంజాయి రవాణా

- **సేఫ్‌జోన్‌గా ఎంచుకున్న స్మగ్లర్లు**
- **ఛత్తీస్‌గఢ్, రంపచోడవరం, ఒడిషా నుంచి సరఫరా**
- **నిఘాపెంచిన పోలీసులు**

అశ్వారావుపేట: ఇటీవల గంజాయి, పలు రకాల మాదక ద్రవ్యాల అక్రమ రవాణా భారీగా పెరిగింది. దీంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసులు దీనిపై నిఘాను పెంచారు. ఛత్తీస్‌గఢ్, భద్రాచలం, రంపచోడ వరం అటవీ ప్రాంతాలు, ఒడిషా రాష్ట్రాల నుంచి గంజాయి వివిధ ప్రాంతాలకు నిత్యం భారీ ఎత్తున అక్రమరవాణా అవుతోంది. స్మగ్లర్లు ఎన్నిసార్లు పట్టుబడినప్పటికీ కొత్తకొత్త విధానాలు, కొత్త రూట్లలో రవాణా చేస్తునా న్నరు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇటీవల మాదక ద్రవ్యాలపై రైళ్ళు, రోడ్డు మార్గాలలతో తరలించే గంజాయిపై దాడులు అధికమయ్యాయి. దీంతో స్మగ్లర్లు అశ్వారావుపేట రూట్‌ను సేఫ్‌జోన్‌గా ఎంచుకున్నారు. ఇటు ఛత్తీస్‌గఢ్ ప్రాంతం నుంచి భద్రాచలం, కుక్కునూరు, అశ్వారావుపేట మీదుగ హైదరాబాదు, చెన్నై వంటి పట్టణాలకు భారీగా అక్రమరవాణా చేస్తున్నారు. ఒడిషా, తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం, నర్సీపట్నం, విశాఖపట్టణం ఏజెన్సీ ప్రాంతాల నుంచి అశ్వారావుపేట మీదుగ రాజధానికి గంజాయిని రవాణా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఏడాది క్రితం ఒక వ్యాన్‌లో సుమారుగా రూ.ఐదులక్షల విలువైన గంజాయి ప్యాకింగ్‌లను రవాణా చేస్తూ సరిహద్దులోని చెక్‌పోస్టువద్ద దొరకటం తెలిసిందే. అశ్వారావుపేట ప్రాంతంలో ఈ తరహా వ్యాపారం జరగదని, పోలీసుల నిఘా ఉండదని అక్రమ వ్యాపార లావాదేవీలు, రవాణాకు సేఫ్‌జోన్‌గా స్మగ్లర్లు భావిస్తుంటారు. అవసరమైతే ఈ ప్రాంతానికి వీటిని ముందుగా చేరవేసి, అక్కడ నుంచి వేరే ప్రాంతానికి చేరవేసుకునేలా నిల్వ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు స్మగ్లర్లు ఈ ప్రాంతంలోని ఏజెంట్లుగా నియమించుకొని, వారి సహకారంతో గంజాయి వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. నిత్యం లక్షల్లో ఈ అక్రమ వ్యాపారం జరుగుతుందని అంటున్నారు. పోలీసులు దీనిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయకపోతే భవిష్యత్‌లో ఈ ప్రాంతంలోను ఈ అక్రమ వ్యాపారలావాదేవీల జోరు పెరిగిపోతుందనే ఆందోళన వ్యక్తం అవుతుంది.

నిఘా కొనసాగుతుంది

●అశ్వారావుపేట సీఐ రవికుమార్

నిత్యం నిఘా కొనసాగుతుంది.తరుచూ వాహనాల తనిఖీ చేస్తున్నాం. గంజాయి రవాణా చేస్తూ దొరికితే కఠిన చర్యలు తీసుకుంటాం.

'పైసల వసూల్'పై తహసీల్దార్‌కు నివేదిక



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గిరిజనులు

దుమ్ముగూడెం: మండలం తూరుబాక వీఆర్‌వో రమేష్‌పై విచారణ నివేదికను తహసీల్దార్ లక్ష్మణ్‌సింగ్‌కు అందజేశారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన పైసల వసూల్ కథనంపై తహసీల్దార్ విచారణకు ఆదేశించారు. ఐర్‌ఐ ఆనంద్ బుధవారం బాధితుల ఆరోపణలపై మంగళవారం సింగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈ నివేదికను తహసీల్దార్‌కు అందజేయగా, దీన్ని ఆర్డీఓకు అందజేస్తామని తెలిపారు. కాగా దీనిపై జిల్లాస్థాయి అధికారిచే మరోమారు సమగ్ర విచారణ జరిపించాలని బాధిత గిరిజనులు బుధవారం తహసీల్దార్ లక్ష్మణ్‌సింగ్‌ను కలసి డిమాండ్ చేశారు. రెవిన్యూ అధికారులు జరిపిన విచారణ ఆద్యంతం తప్పుచేసిన వాళ్లను సమర్థించేలా ఉందని వారు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మ్యుటేషన్లు, సాదాబైనామాల పేరిట ఎవరెవరి వద్ద ఎంతెంత వసూలు చేశారో పూర్తిస్థాయి వివరాలతో కూడిన దరఖాస్తును తహసీల్దార్‌కు అందజేశారు. సమగ్రవిచారణ జరిపి వీఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలని బాధితులు నూపా శీతయ్య, వర్సా వెంకటేష్, నూపా రాంబాబు వినతిపత్రం ఇచ్చారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట యువతి ఆత్మహత్యాయత్నం

కామేపల్లి: పోలీస్‌స్టేషన్ ఎదుట ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సంఘటన ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని తాళ్ళగూడెంలోని ఇల్లెందు-ఖమ్మం ప్రధాన రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని జాస్తిపల్లి గ్రామానికి చెందిన నంద్రు సురేష్ అనే యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడితే పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించలేదని, అన్యాయంగా తమ కుటుంబసభ్యులపై కేసులు పెట్టారని కన్నీటిపర్యంతమైంది. పోలీసుల తీరును నిరసిస్తూ కిరోసిన్ పోసుకోని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఎస్‌ఐ రంజిత్‌కుమార్ ఆమెతో మాట్లాడి ఆందోళనకారులను శాంతింపజేశారు.

కోతుల దాడిలో యువకుడికి గాయాలు



గాయపడిన మహేష్

ఏన్కూరు: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని టీఎల్‌పేట గ్రామంలో బుధవారం సాయంత్రం కోతుల దాడిలో కొవ్వూరి మహేష్ అనే యువకుడికి గాయాలయ్యాయి. మహేష్ తన ఇంట్లోనుంచి బయటకు వస్తుండగా కోతులు దాడిచేశాయి. దీంతో చేతికి రెండుచోట్ల గాయాలవటంతో వెంటనే ఏన్కూరులోని పీహెచ్‌సీకి తరలించి వైద్యం చేయించారు. ఇప్పటికే టీఎల్‌పేటతోపాటు ఏన్కూరు, తిమ్మారావుపేట తదితర గ్రామాల్లో కోతుల దాడిలో పలువురు గాయాలపాలైన సంగతి తెలిసిందే. పంచాయతీ పాలకులు స్పందించి కోతుల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

శిఖం ఆక్రమణపై వీఆర్వో మౌనం

ఆగ్రహం వ్యక్తం చేసిన కప్పలకుంట గ్రామస్థులు



జూలూరుపాడులో వీఆర్‌వోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

జూలూరుపాడు: చెరువు శిఖాన్ని కొంత మంది రైతులు ఆక్రమించుకొని సాగు చేపట్టినప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో కొందరు రైతులు రెవెన్యూ అధికారుల తీరును ఎండగట్టారు. బుధవారం జూలూరుపాడు గ్రామాన్ని వీఆర్వో బీక్లూ,వీఆర్‌ఏ రామారావు సందర్శించారు. చెరువు శిఖం ఆక్రమణకు గురైనా ఎందుకు పట్టించు కోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 15మంది రైతులు చెరువు శిఖాన్ని ఆక్రమిం చుకొని పంటలను సాగు చేయడంతో తమ పశువులు మేతకు వెళ్లె పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కనీసం నీళ్లు తాగేందుకు దారి లేకుండా పోయిందని చెప్పారు. పశువులు తోలుకెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని వివరించారు. రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే చెరువు శిఖానికి రక్షణ లేకుండా పోయిందని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా వీఆర్‌వో మాట్లాడుతూ చెరువు శిఖాన్ని ఆక్రమించుకున్న రైతులను గుర్తించి భూమిని స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రైతులు యల్లంకి చిన్న నాగేశ్వరరావు, గాదె గోవర్ధన్, సాయిల కృష్ణార్జున్‌రావు, సీహెచ్.రామారావు, ఎస్. రామారావు, నున్నా రంగారావు పాల్గొన్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అశాంతికి గురవుతారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు ఏర్పడతాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్‌ఎన్‌ఎన్	10	08

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

● తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
● 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
● 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
● ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
● 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
● 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
● సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	18
వందగదుల సదనం	62	25
శ్రీరామ సదనం	18	13
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	08

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20

స్థానికానికి సమాయత్తం కావాలి

ఎన్నికల్లో అవినీతి, అక్రమాలను నిరోధించాలి ● స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి

ఖమ్మం కలెక్టరేట్: 'భావితరాలకు నీతివంతమైన సమాజాన్ని అందించేందుకు స్థానికసంస్థల్లో అవినీతి అక్రమాలకు తావివ్వకుండా సన్నాహాలు చేయాలి. స్థానికసంస్థల ఎన్నికలకు మూడు నెలల ముందుగానే సిద్ధం కావాలి' అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వి నాగిరెడ్డి అధికారులకు ఉద్బోధించారు. బుధవారం ఖమ్మంలోని టీటీడీసీ సమావేశ మందిరంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు లోకేష్‌కుమార్, రాజీవ్‌గాంధీ హన్మంతుతో పాటు ఖమ్మం పోలీస్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారులతో వచ్చే ఏడాది నిర్వహించనున్న స్థానిక పోరు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సుల ను, ఈవీఎంలను ముందుగానే సిద్ధంచేసుకోవాలన్నారు. రెండు జిల్లాల్లో అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలు ఎన్నికల నిర్వహణ సిబ్బంది, పోలీస్ అధికారుల వివరాలను ముందుగానే సమర్పిం చాలన్నారు. పోలింగ్ కేంద్రాల జాబితా, ఓటర్ల జాబితా జనవరి 2018 నాటికి ముందస్తుగానే సిద్ధం చేయాల న్నారు. ఎన్నికల ఖర్చుకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని దీనికి షాడో రిజిస్టర్ నిర్వహించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు అవినీతికి పాల్పడినట్లు రుజువైతే వారిని పోటీకి అనర్హులుగా పరిగణిస్తామన్నారు. రిగ్గింగ్, పోలింగ్ కేంద్రాల నిర్బంధం వంటి చర్యలకు పాల్పడే వారిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గత స్థానికసంస్థల ఎన్నికలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించినట్లు ప్రస్తుతం జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఆయా జిల్లాల కలెక్టర్లు తమ వనరులకు అనుగుణంగా ఎన్ని విడతల్లో ఎన్నికలు నిర్వహించాలన్న సమాచారాన్ని అందించాలని కమిషనర్ ఆదేశించారు. రెండు జిల్లాల గ్రామపంచాయతీలు, పంచాయతీల్లో విలీనమైన తండాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల పూర్తి వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని నాగిరెడ్డి సూచించారు.

ప్రశాంత నిర్వహణకు చర్యలు: ఖమ్మం కలెక్టర్ లోకేష్‌కుమార్

ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందు కు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లోకేష్‌కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలో గత ఎన్నికల మాదిరిగానే మూడు విడతల్లో ఎన్నికలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 7,59,470 మంది పంచాయతీ ఓటర్లు ఉన్నారని, 1,495 బ్యాలెట్ బాక్సులు, 337 ఈవీఎంలు సంసిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందస్తుగానే శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన పోలీస్ యంత్రాంగాన్ని ఆయా ప్రాంతాల్లో కేటాయించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 2018 నాటికి ఓటర్ల జాబితాను సవరణ పూర్తిచేయనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విధులకు జిల్లాలో సుమారు 6,500 మంది సిబ్బందిని 13వందల మంది పోలీస్ యంత్రాంగాన్ని నియమించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన లు, ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా చేపట్టనున్నట్లు కలెక్టర్ లోకేష్‌కుమార్ తెలిపారు.



సమావేశానికి హాజరైన ఇరుజిల్లాల అధికారులు

భద్రాద్రి జిల్లాలో 3,500 వార్డులు: కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తండాలు గ్రామపంచాయతీలో విలీనం అయ్యాయని వీటి ఫలితంగా ప్రస్తుతం ఉన్న 2,292 వార్డులకు ప్రస్తుతం 3,500 వార్డులు అయ్యాయని భద్రాద్రి జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు చెప్పారు. జిల్లాలో మానవ వనరులు, రక్షణ సిబ్బందని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో నాలుగువిడతలుగా ఎన్నికలను నిర్వహించే దుకు నిర్ణయించినట్లు తెలిపారు. దీనికోసం ప్రతిపాదనలను సమర్పించనున్నట్లు దీనికి అనుమతించాలని ఎన్నికల కమిషనర్‌ను ఆయన కోరారు. ఈ సమీక్ష సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కిషోర్ ఝా, శిక్షణ కలెక్టర్ జి హన్మంతు కొడింబా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్‌కుమార్, సహాయకార్యదర్శులు జయసింహారెడ్డి, విష్ణుప్రసాద్, రెండు జిల్లాల జేసీలు టి వినయ్‌కృష్ణారెడ్డి, రాంకిషన్, జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్, డీఆర్వో జె శివశ్రీనివాస్, రెండు జిల్లాల పంచాయతీ అధికారులు కె శ్రీనివాసరెడ్డి, ఆర్‌పి ఎస్పీ లత, డీసీపీ పీవి గణేష్, ఏసీపీలు షేక్ ఇస్మాయిల్, సురేష్‌కుమార్, ఖమ్మం ,భద్రాచలం కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు పూర్ణచంద్రం, నారాయణరెడ్డి, ఆర్ కుముదిని సింగ్, రవీంద్రనాథ్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సహకారశాఖలో ఉద్యోగోన్నతులు

ఖమ్మం డీసీవో అప్పిరెడ్డికి జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగోన్నతి ● ఇరుజిల్లాల్లో 10 మంది సహకార ఉద్యోగులకు కూడా

ఖమ్మం వ్యవసాయం: ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సహకార సంఘాల ఉద్యోగులకు ఉద్యోగో న్నతులు లభించాయి. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా కో ఆపరేటివ్ అధికారి డీసీవోగా పనిచేస్తున్న శీలం అప్పిరెడ్డికి జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఆయనతోపాటు సహకార శాఖలో ఉమ్మడి జిల్లాల్లో పనిచేస్తున్న నలుగురు సీనియర్ ఇన్స్‌పెక్టర్లకు అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా,



ఉద్యోగోన్నతి పొందిన అప్పిరెడ్డి

ఆరుగురు అసిస్టెంట్ రిజిస్ట్రార్లకు డిప్యూటీ రిజిస్ట్రార్లుగా ఉద్యోగోన్నతుల ఉత్తర్వులు జారీ అయ్యాయి. వారికి పోస్టింగ్‌లు త్వరలో కల్పించనున్నారు.

అసిస్టెంట్ రిజిస్ట్రార్ నుంచి డిప్యూటీ రిజిస్ట్రార్లు ఉద్యోగోన్నతులు పొందిన వారు

1. ఎ. అవధానుల శ్రీనివాస్, ఖమ్మం
2. పి. కృష్ణ, ఖమ్మం.
3. ఎన్. వెంకటేశ్వర్లు, ఖమ్మం
4. ఎ. విజయకుమారి, ఖమ్మం
5. బుద్ధా నాయుడు, ఖమ్మం
6. శ్రీనివాస్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

సీనియర్ ఇన్స్‌పెక్టర్ నుంచి అసిస్టెంట్ రిజిస్ట్రార్లుగా

1. కే. సందీప్, ఖమ్మం
2. ఎంఎస్. మురళీధర్‌రావు , ఖమ్మం
3. ఎస్‌కే. అన్వర్, ఖమ్మం
4. జీవి. రంగాచార్యులు, ఖమ్మం



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేలపైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1950



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : ఉద్యమం
జంతర్‌మంతర్ : 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

పోడు గోస తీరేనా..?

- నిత్యం ఘర్షణల్లో పోడు రైతులు, అటవీ సిబ్బంది
- ధ్వంసమవుతున్న అడవులు.. కనుమరుగవుతున్న వన్యప్రాణులు
- ఏజెన్సీ రైతులకు ఊరట లభించేనా...?
- నేడు ఇల్లెందులో ముగ్గురు మంత్రుల పర్యటన



పోడు కోసం అడవుల్లో యథేచ్ఛగా చెట్లు నరికివేసిన దృశ్యం

ఇల్లెందు: అడవి తల్లి రోదిస్తోంది.... వన్యప్రాణులు, పశుపక్ష్యాదులు ప్రాణాలు అరచేత పట్టుకొని పరుగులు తీస్తున్నాయి. చిన్న చిన్న చెట్లు మొదలుకొని ఎత్తయిన వృక్షాలు, ఆరోగ్యాన్ని పంచే ఔషధ మూలికలను పంచే వృక్ష జాతులు కనుమరుగవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో జీవనోపాధి లేని నిరుపేదలు, ఆదివాసులు, గిరిజనులు పోడు భూముల సాగుకు పూనుకుంటుండటంతో అడువులు కనుమరుగవుతున్నాయి. అడ్డూ అదుపులేకుండా అడవుల ధ్వంసం సాగిస్తూ పోడు సాగుచేస్తుండటంతో ఒకప్పుడు దట్టమైన అడవులు, పారే సెలయేర్లు, ప్రకృతి రమణీయత సంతరించుకున్న అభయారణ్యాలు కలిగిన జిల్లా లో.. నేడు అడవుల విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయింది. 8,062 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో 11,02,094 మంది(2011 జానాభా గణన) జనాభా కలిగిన జిల్లాలో అధికారిక రికార్డుల్లో4.6లక్షల హెక్టార్ల అడవులున్నట్లు పేర్కొన్నా.. అటవీ విస్తీర్ణం మరిం త కుచించుకుపోయినట్లు అనధికార సమాచారం.

యథేచ్ఛగా అడవుల విధ్వంసం

భౌగోళిక విస్తీర్ణంలో 61 శాతం మేర అడవులు కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోజురోజుకు అడవులు అంతరించిపోతున్నాయి. ప్రధానంగా పోడుసాగు సమస్య తీవ్రరూపం దాల్చింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాబల్యం కోసం నక్సలైట్‌ల సంస్థలు, కమ్యూనిస్టు పార్టీలు పెద్ద ఎత్తున పోడుసాగును ప్రోత్సహిస్తుండటం గమనార్హం. అడవుల విధ్వంసాన్ని అరికట్టేందుకు అటవీ సిబ్బంది కొన్ని ప్రాంతాల్లో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నా వారిపై జరుగుతున్న దాడులతో వెనుకడుగు వేస్తున్నారు. అడవులు ధ్వంసం చేసి సాగుచేస్తున్న పోడుభూముల్లో హరితహారం పథకంలో మొక్కలు నాటేందుకు అటవీశాఖ అధికారులు సాగిస్తున్న యత్నాలకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం డివిజన్ల ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇల్లెందు, గుండాల, టేకులపల్లి మండలాల్లో పోడు భూముల స్వాధీన యత్నాలను, ట్రెంచ్ పనులను అడ్డుకుంటుండటంతో అధికారులు దిక్కుతోచని పరిస్థితినెదుర్కొంటున్నారు. వందలాది మంది పోడు రైతులపై పోలీసు కేసులు నమోదు చేస్తున్నా.. పోడు రైతుల బతుకు దెరువుగావున్న పోడుసాగును వదులుకోవడం లేదు. నిత్యం అటవీ ప్రాంతాల్లో పోడు రైతులు అటవీ సిబ్బంది పరస్పర దాడులకు పూనుకోవడం, పోడు రైతులకు మావోయిస్టు గ్రూపులు దన్నుగా నిలుస్తుండటంతో అధికారులు భీతిల్లుతున్నారు.

అతీగతీలేని హక్కుల పత్రాలు

ఏజెన్సీ ప్రాంతాల్లో అడవులను 2005 లోపు నరికి పోడుభూములు సాగుచేస్తున్న గిరిజనులకు పట్టాలివ్వాలని 2006లో ప్రభుత్వం నిర్ణయించినా పూర్తిస్థాయిలో నేటికీ అటవీ భూ హక్కుల పత్రాలు(ఆర్‌వోఎఫ్‌ఆర్) జారీ కాలేదు. రెండు మూడు దశాబ్దాల క్రితం నుంచిసాగులో వున్న పోడురైతులకు సైతం పట్టాలు అందలేదని గిరిజనులు వాపోతున్నారు. మొదటి దశలో ఆర్‌వోఎఫ్‌ఆర్-2006 ప్రకారం పూర్వ ఖమ్మం జిల్లా పరిధిలో 67,790 మంది గిరిజన రైతులు పోడు భూముల పట్టాల కోసం దరఖాస్తులు సమర్పించారు. వీరు క్లెయిమ్ చేసిన భూమి 2,89,914.23 ఎకరాల అటవీ భూమి కావడం గమనార్హం. రెండు జిల్లాల పరిధిలో అటవీ ప్రాంతాలకు చెందిన 38 మండలాల 309 మంది దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. సర్వేలు, తహసీల్దార్, డివిజన్‌స్థాయి కమిటీల పరిశీలన పిదప కేవలం 31,961మందికి చెందిన గిరిజన రైతులు సాగు చేస్తున్న 1,14,082 ఎకరాలకు ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇవ్వాలని జిల్లాస్థాయి కమిటీ నిర్ణయించింది. రెండోదశలో 2012లో కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 9 మండలాలకు చెందిన 92 గ్రామాల పరిధిలో 3,478 మంది దరఖాస్తులు సమర్పించారు. వీరిలో కేవలం 550 మందికి మాత్రమే అటవీ హక్కులు కల్పిస్తామని ఆమోదం తెలిపి మరో 2,473 మంది దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారు. వీటిలో తహసీల్దార్లస్థాయిలోనే 1,989, సబ్‌డివిజన్ కమిటీ స్థాయిలో 447, జిల్లాస్థాయి కమిటీ వద్ద 37 క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇంకా వేలాది మంది రైతులు పోడు భూముల పట్టాలకు నోచుకోకుండా రెవెన్యూ అధికారుల చుట్టూరా ప్రదక్షిణలు చేస్తున్నారు.



అటవీ భూముల్లో తలపడుతున్న పోడు రైతులు, అటవీ సిబ్బంది

మంత్రులపైనే పోడు రైతుల భారం

జిల్లాలో శాంతిభద్రతల నిర్వహణలో తీవ్ర సమస్యగా మారిన పోడు వ్యవహారంపై రాష్ట్ర మంత్రులు దృష్టిసారించాలని ఏజెన్సీ గిరిజనులు కోరుతున్నారు. ఇల్లెందు మండలంలో గురువారం లచ్చగూడెం గ్రామంలో చేపట్టిన లక్ష మొక్కల హరితహారం పథకాన్ని ప్రారంభించేందుకు వస్తున్న ముగ్గురు మంత్రులు ఇల్లెందు ఏజెన్సీలో నిత్య కృత్యంగా మారిన పోడు భూముల ఘర్షణల నివారణకు సానుకూలంగా హామీలు కురిపిస్తారన్న ఆశాభావాన్ని ఏజెన్సీ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన, గిరిజనేతర రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. భూములు ఉండి పట్టాలు లేక కొందరు, ఏళ్ల తరబడి సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు లేక మరికొందరు తల్లడిల్లుతున్నారు. ప్రత్యేకించి గిరిజనేతర రైతుల సమస్యలు ఏజన్సీ ప్రాంతంలో జఠిలంగా మారాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రైతు సహాయక పథకాలు గిరిజనేతరుల రైతులకు అందడంలేదన్న ఆవేదన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వం తాజాగా చేపడుతున్న భూసర్వేలో తమకు యాజమాన్య హక్కులు కల్పించాలని గిరిజనేతర రైతులు వేడుకుంటున్నారు.

నేడు ఇల్లెందుకు ముగ్గురు మంత్రుల రాక

ఇల్లెందు మండలంలో గురువారం ముగ్గురు రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నారు. లచ్చగూడెంలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని రోడ్లు, భవనాలు, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, అటవీశాఖ మంత్రి జోగు రామన్న, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపెల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ఏజెన్సీ గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రగతిబాట

- జాతీయ రహదారులుగా.. పలు రాష్ట్రీయ రహదారులు
- పలు రోడ్లకు కేంద్రం పచ్చజెండా.. విస్తరణకు వడివడిగా అడుగులు
- నూతన చట్టం ప్రకారం చేపట్టేందుకు రాష్ట్రప్రభుత్వం కసరత్తు

(ఆంధ్రజ్యోతి - కొత్తగూడెం)

జాతీయరహదారుల విస్తరణకు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. సాగునీటి ప్రాజెక్టుల తర్వాత రహదారుల విస్తరణకే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రంలోని పలు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తోంది. దీనిలో భాగంగానే జిల్లాలోని పలు రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా విస్తరించేందుకు పచ్చజెండా ఊపింది. రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించిన పలు రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ కూడా ఆమోద ముద్ర వేశారు. వీటి నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

మూడేళ్లలో 500కిలోమీటర్లు పూర్తి...

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడేళ్లలో సుమారు 500కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల విస్తరణ పనులను పూర్తి చేశారు. మరో 500కిలోమీటర్లకు సంబందించిన పనులు కూడా జరుగుతున్నాయ. అయితే జిల్లాలో ఈ రహదారులు కూడా పూర్తిస్థాయిలో పనులు జరిగితే జిల్లాలో రహదారుల కళ సంతరించుకోనుంది. భద్రాచలం సమీపంలోని సారపాక నుంచి ఏటూరునాగారం, కాళేశ్వరం, చెన్నూరు, కౌటాల, సిర్పూర్ వరకు 396కిలోమీటర్ల పొడవున రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా విస్తరింపచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదించడంతో ఆ రోడ్డు విస్తరణకు సంబంధించిన పనులకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. ఇదే క్రమంలో కొత్తగూడెం ఇల్లెందు క్రాస్ రోడ్డు నుంచి ఇల్లెందు, మహబూబాబాద్, నెల్లికుదురు, తొర్రూరు, వలిగొండ, ఎదులాబాద్, ఘట్‌కేసర్, ఓఆర్‌ఆర్‌మీదుగా హైదరాబాద్ మీదుగా 234కిలోమీటర్ల రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా విస్తరింపజేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రిన్‌సిగ్నల్ లభించింది. అదేవిధంగా సూర్యాపేట నుంచి ఖమ్మం, అశ్వారావుపేట మీదుగా ఏపీలోని రాజమండ్రి వరకు ఉన్నటువంటి రాష్ట్ర రహదారిని కూడా 177కిలోమీటర్ల వరకు జాతీయరహదారి నిర్మాణ విస్తరణ పనులు చేపట్టేందుకు కూడ కేంద్రం నిధులిచ్చింది. అదేవిధంగా భద్రాచలం నుంచి జిలుగుమెల్లి, జంగారెడ్డిగూడెం, దేవరపల్లివరకు సుమారు 68కిలోమీటర్లు కూడా జాతీయరహదారి విస్తరణకు నిధులు మంజూరయ్యాయి. ఇవి పూర్తయితే.. జిల్లా రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంది.



జాతీయరహదారిగా విస్తరించనున్న కొత్తగూడెంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్డు

పొరుగు రాష్ట్రాలకూ మెరుగుపడనున్న రవాణా

జాతీయరహదారుల నిర్మాణం, విస్తరణతో సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలకు ప్రయాణం మరింత సులభతరమవుతుంది. అయితే ఈ రోడ్డు పనుల విస్తరణకు భూసేకరణ చట్టం 2017.. 123జీవో ప్రకారం భూసేకరణ జరిపేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు సమాచారం. దీని ప్రకారం భూయజమానులతో సంప్రదింపుల ద్వారా భూమిని సేకరించేందుకు సిద్ధమవుతున్నారు. అధిక మొత్తంలో పరిహారం అందడం వల్ల త్వరగా భూసేకరణ జరిపేందుకు కూడా అవకాశం ఉంటుంది. అయితే రాష్ట్రంలోని పలు రాష్ట్రీయ రహదారులన్నింటిని.. జాతీయ రహదారులుగా విస్తరింపచేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఆర్‌అండ్‌బీ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతగానో కృషి చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి జాతీయమార్గాలను ఏర్పాటు చేసి నిధులు అధిక మొత్తంలో కేటాయించాలని అనేక సార్లు కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి ప్రతిపాదనలు కూడా చేశారు. జాతీయ రహదారుల విస్తరణలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనేకరకాలుగా ప్రణాళికలను రూపొందిస్తున్నారు. గడువులోపు నాణ్యతతో నిర్మాణాలు పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు అధికారులతో రహదారుల నిర్మాణాలపై మంత్రి తుమ్మల సమీక్షిస్తున్నారు. మొత్తంగా ఈ రహదారులు పూర్తయితే జిల్లా రూపురేఖలే మారనున్నాయి.

కేటీపీఎస్ ఆందోళనలకు తెర

- కొత్త జాబితాలో 624మంది కాంట్రాక్టు కార్మికులకు చోటు
- కార్మిక కుటుంబాల్లో ఆనందోత్సాహం

కేటీపీఎస్(పాల్వంచ): కేటీపీఎస్ కాంట్రాక్టు కార్మికులకు ఊరట లభించింది. ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ప్రతిపాదించిన జాబితాలో స్థానం దక్కలేదని ఆందోళన బాటపట్టిన కార్మికులు ఉన్నతాధికారుల నిర్ణయంతో శాంతించారు. తాజాగా తెలంగాణ జెన్‌కో మరో 624మందికి విలీన జాబితాలో స్థానం కల్పిస్తూ బుధవారం జాబితాను విడుదల చేసింది. పాల్వంచ లోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు విలీన జాబితాలో స్థానంకోసం ఓఅండ్ ఎంనుంచి 1097మంది, 5,6దశలనుంచి 1797మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో గతనెలలో విడుదల చేసినమొదటి జాబితాలో ఓఅండ్ఎం కార్మికులకు 411 మందికి స్థానం లభించగా, 5,6దశల కార్మికులకు 1203మందికి అవకాశం లభించింది.

నూతన జాబితాకు దారిలా..

ఈ నేపథ్యంలో పెండింగులో ఉన్న కార్మికులు ఆందోళన బాటపట్టారు. పలువురు ఆత్మహత్యా యత్నాలు చేయగా బొల్లోరుగూడేనికి చెందిన కేశబోయిన నాగేశ్వారావు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఆందోళనకు కారణమవుతున్నారనే ఉద్దేశ్యంతో మాజీమంత్రి వనమా వెంకటేశ్వరావుతో పాటు మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతినేని సుదర్శన్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాలను అరెస్టు చేసి దమ్మపేట స్టేషన్‌లో నిర్బందించారు. దీంతో జెన్‌కో యాజమాన్యం మిగతా కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈనేపథ్యంలోనే మరోసారి సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం కేటీపీఎస్ ఓఅండ్ఎంలో తాజాగా 367మందికి స్థానం కల్పించారు. మరో319 దరఖాస్తులు వివిధ కారణాలతో వాటిని పక్కన పెట్టారు. కేటీపీఎస్ 5,6దశల్లోనూ కొత్తగా 257మందికి స్థానం కల్పించారు. దీంతో ఈకర్మాగారంలో 98శాతం మందికి విలీనంలో స్థానం దక్కినట్టు అయింది. కేవలం 37మందిని మాత్రమే వివిధ కారణాలతో జాబితాలో స్థానం దక్కించుకోలేకపోయారు. బుధవారం జాబితా విడుదల సందర్భంగా ఎటువంటి సంఘటనలు తలెత్తకుండా ఎస్పీఎఫ్ సిబ్బంది గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. కేటీపీఎస్‌లో నూతనంగా విలీన జాబితాలో స్థానం పొందిన కార్మికులు వేడుకలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు. అయితే కేటీపీఎస్‌ల విలీనంలో కొంతమంది అనర్హులకు చోటుకల్పించారనే ఆరోపణలు సైతం వెలుగులోకి వస్తున్నాయి.

జాబితాలో నాగేశ్వరావు పేరు...

కేటీపీఎస్ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జాబితాలో స్థానం దక్కలేదని డీఈ కార్యాలయంలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న కేశబోయిన నాగేశ్వరరావు పేరు తాజా జాబితాలో చేర్చినట్లు తెలిసింది. అదే మొదటి జాబితాలో నాగేశ్వరరావు పేరువచ్చి ఉంటే కుటుంబం ఒంటరిదయ్యేది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఉద్యోగం నాగేశ్వరావు సతీమణికి ఇవ్వనున్నట్టు సమాచారం

జీఎం కార్యాలయంలో స్వచ్ఛ పక్వాడా



స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి అధికారులు

(ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం)

కొత్త గూడెం ఏరియా జీఎం కార్యాలయ ఆవరణలో బుధవారం స్వచ్ఛ పక్వాడా కార్య క్రమం జరిగింది. కొత్తగూడెం ఏరియా జన రల్ మేనేజర్ కేవీ. రమణమూర్తి పాల్గొని చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మన సంస్థ సీఅండ్ ఎండీ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 16నుంచి 31తే దీ వరకు ఈ స్వచ్ఛ పక్వాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. మన పరిసరా లు పరిశుభ్రంగా ఉన్నపుడూ మనకెలాంటి రోగాలు రావని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌వో టు జీఎం షాలెం రాజు, ఏజీ ఎం (ఈఅండ్ఎం) సత్యనారాయణ, డీజీఎం సివిల్ సూర్య నారాయణ, డీజీఎం (పర్స నల్) డీ.సోల్మన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ తి వారీ, డీజీఎం ఐఈ జ్యోతి, డీజీఎం ఎఫ్ అం డ్ ఏ పాండురంగారావు, ఎస్ఈ ఐఈ డాక్టర్ బెహరా, డిప్యూటీ పీఎంలు కిరణ్ బాబు, సలీం, సీనియర్ ఐవోలు మధుబాబు, భుజంగరావు, డిప్యూటీ మేనేజర్ ఎన్విరాన్మెంట్ శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ ఐటీ శేషశ్రీ, వజ్రమ్మ, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హెవీవాటర్ ప్లాంట్‌ను సందర్శించిన
సింగరేణి మహిళా కళాశాల విద్యార్థులు

(ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం)

మణుగూరు లోని హెవీవాటర్ ప్లాంట్ (భారజల కర్మాగారం)ను కొత్తగూడెంలోని సింగరేణి మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ (ఎంఎస్ సీఎస్) విద్యార్థినులు బు ధవారం ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా సందర్శించారు. అక్కడున్నటువంటి క్వాలిటి లెవల్స్ పరిశీలించారు. హెచ్ఆర్‌డీ జీఎం సుధాకర్ విద్యార్థులకు హెవీవాటర్ ప్లాంట్‌కు సంబంధించిన విషయాలను వివరించారు. విద్యార్థుల వెంట స్టాటిస్టిక్ ల్ లెక్చరర్ రూబీనారాణి విద్యార్థులతో ఉన్నారు. విద్యార్థు లకు కళాశాల ప్రిన్సిపల్ శైలజా రూబీ అభినంద నలు తెలిపారు.

ఏఐటీయూసీతో కలిసి పోటీ చేస్తాం

● ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ డాలయ్య

(ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం)

సింగరేణి గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్‌యూ నియన్ (ఏఐటీయూసీ)తో కలిసి ఐఎన్‌టీ యూసీ (ఎస్‌సీఎంఎల్ యూనియన్) పోటీ చేస్తున్నట్లు ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ బి.డాలయ్య తెలిపారు. బుధవారం కొత్తగూ డెంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ యూనియన్ నాయకులతో కలిసి మాట్లాడారు. ఇటీవల ఢిల్లీలో ఐఎన్‌టీ యూసీ ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డితో ఏఐటీయూసీ ఢిల్లీ నేతలు సిం గరేణి గుర్తింపుసంఘం ఎన్నికల్లో పొత్తుపై చర్చలు జరిపి నిర్ణయం తీసుకున్నట్లు తె లిపారు. డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్, ఎస్‌సీఎంఎల్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ)కి మాత్రమే గుర్తింపు ఉంద ని సింగరేణి గుర్తింపుసంఘం ఎన్నికల్లో ఆ యూనియన్‌కే పోటీచేసే హక్కుఉందని ప్రకటించినట్లు తెలిపారు. పిచ్చేశ్వరరావు నా యకత్వంలో సింగరేణి కోల్‌మైన్ లేబర్‌యూ నియన్‌కు గుర్తింపు లేదని ఆ యూనియన్ తికు ఎన్నికల్లో పోటీచేసేందుకు అర్హత లేదని డిప్యూటీ చీఫ్‌లేబర్ కమిషనర్ ప్రకటించినట్లు డాలయ్య తెలిపారు. గత ఎన్నికల్లో సింగరేణి లో గెలిచి నాలుగేళ్లపాటు బాధ్యతలు చేపట్టి న తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం సింగ రేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. స్ట్రక్చర్ కమిటీల ద్వారా సిం గరేణి అధికారులతో చర్చించి సమస్యల ప రిష్కారంలో ఏ మాత్రం శ్రద్ధ చూపలేదని ఆ రోపించారు. ప్రతీ నెల జనరల్ మేనేజర్లతో, నెలకొసారి డైరెక్టర్లతో మూడు నెలలకో సారి సీఎండీతో స్ట్రక్చర్ మీటింగ్ కొనసా గు తుందని, ఆరు నెలలకు ఒకసారి త్రైపాక్షిక



సమావేశంలో మాట్లాడుతున్న డాలయ్య

సేఫ్టీ సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశాను గుర్తింపుసంఘంగా ఉన్న తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం నిర్వహిం చలేకపోయిందని ఆరోపించారు. ఏవో మొ క్కుబడిగా కొన్ని స్ట్రక్చర్ మీటింగ్‌లు ఏర్పాటు చేసుకుని కార్మికులకు ఉపయోగపడని స మస్యలపై చర్చించారన్నారు. ఆ సంఘానికి గౌరవ అధ్యక్షురాలిగా నిజామాబాద్ ఎంపీ కవిత ఉన్నప్పటికీ సకాలంలో సమావేశాలు ఏర్పాటు చేయలేక పోయారని విమర్శించా రు. ఆ యూనియన్ గెలిచినప్పటి నుంచి గ్రూపు తగాదాలు వర్గపోరుతో కొట్టుమిట్టాడు తూ ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుని జై ళ్లకు వెళ్లిన సంఘటనలున్నాయన్నారు. అంతర్గత విబేధాల వల్ల ఆ యూనియన్ మ ధ్య ఎన్నికలు జరిగాయని వివరించారు. వార సత్వ ఉద్యోగాలు సింగరేణి కుటుంబాలకు అందచేస్తామని ప్రకటించిన ఆ యూనియన్ కోర్టులో చుక్కు ఎదురుకావడంతో ప్రత్యామ్నా య మార్గాలను ఎంచుకోలేకపోయిందని ఆ రోపించారు. సింగరేణి కుటుంబాలకు చెందిన 4,500మంది వారసత్వ ఉద్యోగాల కోసం దర ఖాస్తు పెట్టుకున్నప్పటికీ వారికి అన్యాయం చేశారన్నారు. రానున్న సింగరేణి ఎన్నికల్లో ఆ యూనియన్‌కు ఓట్లడిగే హక్కులేదని పోటీ చేసినా కార్మికులు సహకరించ కుండ ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మిత్ర పక్షంగా ఉన్న యూనియన్‌కు సహకరిం చా లని కోరారు. కార్మికులకు సొంతింటి కలను ఇప్పటికీ నెరవేర్చలేదని, ఎన్నికల ముందు సింగరేణి కార్మికులకు ఇన్‌కంట్యాక్స్‌ను ర ద్దుచేయిస్తామని, మెడికల్ కళాశాలను ఏర్పా టు చేయిస్తామన్న హామీలను నెరవేర్చలేద న్నారు. సింగరేణి కార్మికులు ఇప్పటికైన టీబీజీకేఎస్‌ను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జాయింట్ సెక్రటరీ త్యాగరాజన్, ఎంఏ. రజా క్, నాగభూషణం, జడ్పీటీసీ పరంజ్యోతి, నాడె లక్ష్మణ్, జక్కంసీతయ్య, అన్వర్‌పాషా, జగన్, సైమన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ రాజ్యస్థాపనే కన్నమ్మకు నిజమైన నివాళి

ఇప్టూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

కొత్తగూడెం అర్బన్: కార్మికవర్గ రాజ్యస్థా పన లక్ష్యమే కన్నమ్మకు అర్పించే నిజమైన నివాళి అని ఇఫ్టూజిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అ న్నారు. బుధవారం కొత్తగూడెం క్లబ్‌లో జ రిగిన సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ నేత కన్నమ్మ సంతాపసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్, సీపీఐ (ఎంఎల్) జి ల్లా నాయకుడు మాచర్ల సత్యం మాట్లాడారు. కార్మికవర్గ హక్కుల, సౌకర్యాలు, ఇతర చట్టబద్ధహక్కుల సాధన కోసం ఇఫ్టూ ఇచ్చిన పిలుపులో కన్నమ్మ మిలిటెంట్‌గా పోరాడిం దన్నారు. సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ క్రియాశీలకంగా పోరాడిందన్నారు. ఇఫ్టూ జి ల్లా ఉపాధ్యక్షులు సంజీవ్, మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు స మాన పనికి సమాన వేతనంకోసం కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. అత్యున్న త సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వ జీవోను అమలు చేస్తామని సీఅండ్ఎండి సర్క్యూలర్ పంపడం బాధాక రమన్నారు. సంతాపసభలో పాయం వెంకన్న, చంద్రశేఖర్, డి. అరుణ, ఉమాపతి, నాగమ్మ, రాధ, సీ ఎల్‌సీ సింగ్ ఉపేందర్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు కే.సురేందర్, లచ్చమ్మ, మల్లేశ్వరి, నాగలక్ష్మి, లక్ష్మణ్, భగవాన్ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ప్రసాద్

రిలీవ్డ్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తే ఉద్యమం

● కేటీపీఎస్ దీక్షల్లో టీఈఈ జేఏసీ నేతల హెచ్చరిక

కేటీపీఎస్(పాల్వంచ): తెలంగాణ ప్రభు త్వంనుంచి అప్పనంగా వేతనాలు పొందుతూ కవ్వింపు చర్యలకు పాల్పడు తున్న ఆంధ్రా రిలీవ్డ్ ఉద్యోగులకు పదోన్న తులు కల్పిస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తామని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు హెచ్చరించారు. పాల్వంచలోని కేటీపీఎస్ అంబేద్కర్ సెంట ర్‌లో బుధవారంనుంచి ప్రారంభమైన రిలే నిరాహారదీక్షలను పురస్కరించుకొని రాష్ట్రనా యకులు బీమ్లా, ప్రవీణ్‌కుమార్ మాట్లా డారు. విద్యుత్ సంస్థల్లో ఉద్యోగుల విభజన స్థానికత ప్రాతిపదికగా తక్షణమే చేపట్టాలని, కోర్టు కేసులు ఉపసంహరించుకునే వరకూ ఆంధ్రా ఉద్యోగులకు వేతనాలు చెల్లించవద్దని డిమాండ్ చేసారు. తెలంగాణ విద్యుత్ ఉద్యో గులకు ఇచ్చిన పదోన్నతులను యథావిధిగా కొనసాగించాలని లేకపోతే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. దీక్షల్లో శ్రీనివాస రావు, ప్రవీణ్ కుమార్, పూల్యా, రామకృష్ణ, సమీర్ అహ్మద్, జీవీ రమణ, ముషారఫ్, ర ఘువీర్‌లు కూర్చున్నారు. దీక్షలను కేటీపీఎస్ ఎస్ఈలు నరసింహ, హతీరామ్‌లు ప్రారం భించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, నరసిం హారాములు, కోటేశ్వరావు, సుమన్, కృష్ణ, రవికుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు. దీక్షలకు 1969 తెలంగాణ ఉద్యమ నాయ కులు మదన్‌లాల్ సంఘీబావం తెలిపారు.

రూ.10కోట్లతో పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్

పెద్దమ్మతల్లి(పాల్వంచ రూరల్): పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధి కోసం ఇటీవల రూ.10కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు తయారు చేశారు. దేవాదాయ శాఖ ఇంజనీర్లు ఆర్కిటెక్స్, అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ మాస్టర్‌ప్లాన్ ప్రణాళికలను స్థానిక ఎమ్మెల్యే జలగం వెంకటరావుతో చర్చించనున్నారు. దీంతో భక్తులకు తగు సౌకర్యాలను కల్పించేందుకు ప్రణాళికలను తయారు చేశారు.

దేవాలయ ఆవరణలో చేపట్టే పనులు ఇవి..

● ప్రస్తుత దేవాలయ, మహా మండపం చుట్టూ ప్రదక్షణల మండపం ఎత్తు పెంచి విశాలంగా చేయడం

● దేవాలయం చుట్టూ నూతనంగా ప్రాకార మండపం పైన విగ్రహాల సాలాహారం నిర్మాణం చేసి పలు ఆలయాల విగ్రహాలు ప్రతిష్ఠించడం

● అమ్మవారి జన్మస్థలం వద్ద ప్రత్యేకంగా దేవాలయం నిర్మాణం చేయడం.

● దేవాలయ ప్రాంగణంలో ప్రసాదాలు తయారుశాల, పూజల ప్రసాదాల టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేయడం.

● దేవాలయం ఆవరణలో నూతనంగా శివాలయం నిర్మాణం చేయడం.

● ప్రత్యేకంగా దేవాలయం చుట్టూ క్యూలైన్స్ నిర్మాణం చేయడం.

● దేవాలయం మండపం పునఃనిర్మాణం చేసి పైన చుట్టూ సాలాహారం, విగ్రహాలు నిర్మాణం చేయడం.

● దేవాలయం ఆవరణలో నూతనంగా యాగశాల నిర్మాణం చేయడం.

● భక్తులకు మంచినీటి వసతి కొరకు శాశ్వతంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం.

● దేవాలయం పక్కన సులబ్‌కాంప్లెక్స్ నిర్మాణం.

దేవాలయం ఎదుట ఖాళీ స్థలంలో అభివృద్ధి పనులు..

● దేవాలయం ముందు, పక్కన సుమారు 50షాపులు గల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

● దేవాలయం ముందు నుంచి చివరి వరకు సుమారు 65అడుగుల రోడ్డు నిర్మాణం

● మూడు కళ్యాణ మండపాలతో కూడిన కాంప్లెక్స్ నిర్మాణం చేయడం

● ప్రత్యేకంగా 4గెస్ట్‌హౌస్‌లు, 25వసతి గదులు నిర్మాణం చేయడం.

● భక్తులకు ఉచిత డార్మెటరీ హాల్స్, సులబ్ కాంప్లెక్స్‌లు, మంచినీటి ట్యాంకులు నిర్మాణం చేయడం.

● పార్కింగ్ స్థలాలు ఏర్పాటు దేవస్థానం స్థలముల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం

● నూతనంగా అన్ని వసతులతో స్త్రీలు, పురుషులకు వేరు వేరుగా స్నానల గదులు నిర్మాణం.

● కళ్యాణకట్ట నిర్మాణం, భక్తులు వంటలు చేసుకునే విధంగా అవసరమైన షెడ్స్ నిర్మాణం.

తుమ్మలకు వైశ్య ప్రముఖుల పరామర్శ

దమ్మపేట: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేటకు చెందిన వైశ్య ప్రముఖులు హైదారాబాద్‌లో బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో దమ్మపేట వైస్ సర్పంచ్ దారా మల్లిఖార్జునరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పసుమర్తి ముక్తేశ్వరరావు, పామాయిల్ సంఘం నాయకుడు దారా తాతారావు, ఆర్‌ఎంపీ శేషగిరిరావు ఉన్నారు.

అకాల వర్షం

● ఆందోళనలో రైతులు ● పంటలకు సోకుతున్న తెగుళ్లు

చంద్రుగొండ: అల్ప పీడన ప్రభావంతో రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళ, బుధవారాల్లో మండలంలో 56.2మి.లీ. వర్షం కురిసింది. దీంతో వరి పొలాలు వరద పారి నీటితో నిండాయి. లోతట్టు ప్రాంతాల్లో వేసిన పత్తి పొలాల్లో వర్షపు నీరు నిలవడంతో పంట ఎర్ర బారింది. వారం రోజుల క్రితం వేసిన మిరప తోటల్లో వర్షపు నీరు నిలిచి మొక్కలకు వేరు కుళ్లు, తెగుళ్ల సోకింది. మిరప సాగు కోసం ఎకరానికి రూ.20వేలు ఎరువులు, విత్తనాలు, కూలీలకు వెచ్చించారు. తోటలో నిలిచిన వర్షపు నీటిని తొలగించే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. మండలంలో వ్యాపార, వాణిజ్య పంటగా పత్తిని 10వేల ఎకరాల్లో సేద్యం చేస్తున్నారు. ప్రస్తుతం పూత దశలో ఉంది. అకాలంగా కురిసిన వర్షంతో పూత రాలిపోయి వర్షపు నీరు నిలవడంతో మొక్కలు ఎర్రబారుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి మొక్కల్లో ఆకులు, ఎర్రబారి తెగుళ్ల ఆశించాయి. నాట్లు వేసిన వరి పొలాల్లో వర్షపు నీరు ఉధృతితో వరద పారుతుంది.


పత్తిలో చేనులో నిలిచిన నీరు

మంత్రి తుమ్మల చొరవతో తుది దశకు పనులు

● ఉధృతంగా ప్రవహిస్తున్న మల్లెపూల వాగు ● రైతుల హర్షం

దమ్మపేట: రెండు రోజుల పాటు కురిసన వర్షాలకు మండల పరిధిలోని లింగాల పల్లి శివారు మల్లెపూల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వాగు ద్వారా నీరు శ్రీరామపురం పెద్ద చెరువు నిండిన తరువాత సత్తుపల్లి మండలంలోని అతిపెద్ద చెరువైన బేతుపల్లి చెరువులోకి చేరుతుంది. బేతుపల్లి చెరువు నుంచి ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాలువ ద్వారా వేంసూరు మండలంలోని చెరువులను నింపుతుంది. వర్షాభావ పరిస్థితులు అత్యధికంగా ఉండే వేంసూరు మండలానికి మల్లెపూల వాగే ప్రధానమైన నీటి వనరు. వాగు ప్రవహించే కాలువ, శ్రీరామపురం పెద్ద చెరువుల మరమ్మతులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధతో మిషన్ కాకతీయ మూడో దశలో రూ.13 కోట్లు మంజూరు చేయించారు. ఈ పనులు శరవేగంగా పూర్తయ్యేలా మంత్రి చర్యలు తీసుకోని ఇంటికి వచ్చిన ప్రతిసారి పరిశీలిస్తున్నారు. పనులు చివరి దశకు చేరుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాల్వల నిర్మాణంతో చెరువులు నిండినప్పుడు వరద ఆయకట్టు మీద పడకుండా నష్ట నివారణ తగ్గుతుంది. దీందో తొలి వర్షాలకే చెరువులు నిండనున్నాయి.


ప్రవహిస్తున్న మల్లెపూల వాగు

'డబుల్'తో పేదల కల సాకారం

● లబ్ధిదారుల ఎంపిక సభలో ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట: డబుల్ బెడ్ రూం ఇళ్లు అందించి ప్రభుత్వం పేదల కల సాకారం చేస్తుందని ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం అంకంపాలెంలో మంత్రి తుమ్మల ప్రారంభించే డబుల్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సభ బుధవారం సర్పంచ్ గురుమూర్తి అధ్యక్షతన జరిగింది. సభకు హాజరైన ఎమ్మెల్యే తాటి మాట్లాడుతూ ఎటువంటి రాజకీయాలకు తావివ్వకుండా నిస్పక్షపాతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి తుమ్మల ఆకాంక్షలు పేదలకు వరంగా మారిందన్నారు. ప్రతి పేదవాడికి ఇళ్లను దశలవారీగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భద్రకాళి, ఎంపీడీవో నాగేశ్వర రావు, టీఆర్ఎస్ నాయకులు పానుగంటి సత్యం, పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, పైడి సాయి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తాటి వెంకటేశ్వర్లు

విచారణ జరపాలని డిమాండ్

డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై పునఃవిచారణ జరిపించాలని పలువురు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన కాకా ప్రసాద్, వాడే వెంకట్రావు, తదితరులు బుధవారం లబ్ధిదారుల ఎంపికను వ్యతిరేకిస్తూ ప్రకటనను అందజేశారు. అనర్హులను లబ్ధిదారులుగా ఎంపికచేశారన్నారు.

ముగ్గురి బైండోవర్

చంద్రుగొండ: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో సారా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై బుధవారం ఎక్సైజ్‌శాఖ అధికారులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. గ్రామానికి చెందిన బానోతు హాథీరాం, లక్ష్మీ, భీముడులను తహసీల్దార్ కనకరదుర్గ ఎదుట హాజరుపర్చి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ ఎస్సై ఈడీఎస్. స్వామి, హెడ్ కానిస్టేబుల్ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు. ఉన్నారు.

జగన్నాథపురంలో రెవెన్యూ సభ

ములకలపల్లి: మండల పరిధిలోని జగన్నాథపురం పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ సోయం కృష్ణ అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా వారసత్వ పట్టాదారులకు పాస్ పుస్తకాలను తహసీల్దార్ రాం నరేష్, సర్పంచ్ కృష్ణలు పంపిణీ చేశారు.

ముగిసిన క్రీడలు

ములకలపల్లి: ములకలపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీలు బుధవారం ముగిశాయి. వాలీబాల్ జూనియర్ విభాగంలో కమలాపురం, సీనియర్ విభాగంలో ములకలపల్లి కబడ్డీలో పూసుగూడెం, ఖోఖోలో కమలాపురం, కేజీబీవీ ములకలపల్లి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వీరికి జడ్పీటీసీ బత్తుల అంజి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎన్. వీరభద్రం, ఎస్‌ఎంసీ చైర్మన్ ఎం. శ్రీనివాస్, పీడీలు పి. వెంకటేశ్వర్లు, రాంబాబు పాల్గొన్నారు.

ఉద్యాన మహోత్సవంలో..


మొక్కలను పరిశీలిస్తున్న రైతులు

దమ్మపేట: హైదారాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ ఉద్యావన మహోత్సవానికి దమ్మపేట, అశ్వారావుపేట మండలాల నుంచి 50మంది రైతులు హాజరైనట్లు దమ్మపేట మండల ఉద్యాననాధికారి సందీప్ బుధవారం తెలిపారు.

నేడు టీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం

● విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట: పేదలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని ట్రైకార్ చైర్మన్, ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువారం దమ్మపేట మండలం, అంకంపాలెంలో జరిగే టీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశానికి కార్యకర్తలు, నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారని ఆయన తెలిపారు. సమావేశంలో ఎంపీపీ బరెగడ కృష్ణ, పేరాయిగూడెం సర్పంచ్ నార్లపాటి సత్యావతి, కొల్లి వెంకటరమణ, లింగిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

దమ్మపేట: అంకంపాలెంలో మంత్రి తుమ్మల డబుల్ బెడ్ రూం ఇళ్లను మంత్రి ప్రారంభించిన అనంతరం టీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం జరుగుతుందని టీఆర్ఎస్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు తెలిపారు.

ఆనందోత్సాహంతో గంగమ్మ ఒడికి

● గ్రామాల్లో గణపయ్యకు ఘనంగా పూజలు ● పలుచోట్ల అన్నదానం, నిమజ్జన కార్యక్రమాలు


పేట లక్ష్మీగణపతి ఆలయంలో


పేటలో యువకుల కోలాహలం


నారంవారిగూడెంలో అన్నదానం

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్: ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజలు అందురకున్న గణనాథులను పలుచోట్ల బుధవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అన్నదానాలు నిర్వహించారు. మండలంలోని నారంవారిగూడెం, జమ్మిగూడెం, రెడ్డిగూడెం, అశ్వారావుపేటలోని అటెండర్స్ కాలనీ, గాంధీబొమ్మ సెంటర్‌లోని మండపాల వద్ద అన్నసంతర్పణలు జరిగాయి. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా నిమజ్జన కార్యక్రమాల్లో అందరూ రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. మంగళవారం రాత్రి అశ్వారావుపేట లక్ష్మి గణపతి ఆలయంలో పలువురు దంపతులు లక్ష గరిక పూజ నిర్వహించారు.

చిన్నారులకు బహుమతులు

దమ్మపేట: పర్యావరణాన్ని కాడాలనే కాంక్షతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి ప్రతిష్ఠించిన చిన్నారులకు గణేష్ ఉత్సవ కమిటీ బుధవారం బహుమతులను అందజేసింది. మండల పరిధిలో చిల్లగుంపు గ్రామానికి చెందిన చిన్నారులు ఇంటికో మట్టి విగ్రహాన్ని తయారు చేసి వినాయక చవితి జరిపారు. చిన్నారుల్లో పర్యావరణంపై వున్న మక్కువను ప్రోత్సహించేందుకు ఆగ్రామ ఉత్సవ కమిటి ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు చేతుల మీదుగా బహుమతి అందించి చిన్నారులను అభినందించారు.


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

● సంక్షిప్తంగా

● **అశ్వారావుపేట రూరల్:** గుమ్మడివల్లి ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం ఆశాకార్యకర్తలకు మలేరియా పరీక్షల కిట్లను మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు మందపాటి రాజమోహనరెడ్డి, సర్పంచ్ మడకం మంగరాజు, వైద్యుడు హరిష్ పంపిణీ చేశారు.

● అశ్వారావుపేట మండలంలో రెండో విడత దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని బుధవారం తిరుమలకుంట పంచాయతీలో సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య, వైద్యుడు ప్రసాద్ ప్రారంభించారు.

● **దమ్మపేట:** దమ్మపేట రెవెన్యూ మౌజాలో అటవీ శాఖకు రైతులకు మధ్య నెలకొన్న వివాదాలను శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజన సంఘం నాయకులు తాటి పోతురాజు, తాటి సూరిబాబు, కుంజా సూరిబాబు, తెల్లం రామారావు, సోయం పోతురాజు, ఊకే ముత్యాలరావు పేర్కొన్నారు.

● **అశ్వారావుపేట టౌన్:** అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న వెంకటరమణ బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు హాజరై సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు శ్రీలలిత, రవి, ఎంపీపీ బరెగడ కృష్ణ, టీఆర్ఎస్ నాయకులు కొల్లు వెంకటరమణ, సర్పంచ్ నార్లపాటి సత్యావతి, తదితరులు హాజరయ్యారు.

● **అశ్వారావుపేట టౌన్:** కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణంలోని పేట మాలపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త అల్లాడి శ్రీనివాసరావును బుధవారం ఆపార్టీ జిల్లా నాయకులు జుపల్లి రమేష్, నంద్ర రమేష్, పరామర్శించారు.

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజేరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్



10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?
ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. ‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కొర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లొహాని

22. ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్‌ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా



32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. ‘జాట్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) ఆస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ప్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ప్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి	8) బి	15) సి	23) బి	31) ఎ	39) ఎ
2) బి	9) ఎ	16) డి	24) సి	32) సి	40) ఎ
3) సి	10) ఎ	17) సి	25) డి	33) ఎ	41) డి
4) ఎ	11) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
5) డి	12) సి	19) సి	27) డి	35) ఎ	43) సి
6) సి	13) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
7) సి	14) బి	21) ఎ	29) బి	37) డి	45) సి
		22) సి	30) సి	38) ఎ	

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్‌ఎస్‌ఇఎ), బయాలజీ (ఎన్‌ఎస్‌ఇబి), కెమిస్ట్రీ(ఎన్‌ఎస్‌ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్‌ఎస్‌ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్‌ఎస్‌ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్‌ఎస్‌ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్‌ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్‌ఒ, ఐఎన్‌జెఎస్‌ఒ, ఐఎన్‌పిహెచ్‌ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కోలాహలంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం

● నిమజ్జనానికి భారీ బందోబస్తు ● భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్



గోదావరిలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం



భద్రాచలం: భద్రాచలం వద్ద గోదావరిలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కొనసాగుతోంది. ఐదురోజుల పాటు భక్తులచే పూజలందుకున్న వినాయక విగ్రహాలను భక్తులు గణపతిబప్పా మోరియా అంటూ గోదావరిలో నిమజ్జనం చేస్తున్నారు. వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, నల్గొండ తదితర ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలను భద్రాద్రి వద్ద గోదావరిలో నిమజ్జనం చేసేం దుకు తీసుకొస్తున్నారు. నిమజ్జనం అనంతరంతమ ఆరాధ్య దైవమైన రామయ్యను దర్శించుకున్నారు. భక్తులు భారీ ఎత్తున సెప్టెంబరు రెండు నుంచి నాలుగు వరకు తరలివచ్చే అవకాశం ఉండ టంతో భద్రాద్రి దేవస్థానం అధికారులు లక్ష లడ్డూలను సిద్ధం చేస్తున్నారు.

పెరుగుతున్న గోదావరి నీటిమట్టంతో పనులకు ఆటంకం

అనూహ్యంగా గోదావరి నీటి మట్టం పెరుగుతుండటంతో భద్రాచలం వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టిసారిస్తున్నారు. బుధవారం భద్రాచలం గోదావరి నిమజ్జన ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయక పోవడం పట్ల సర్వత్రా ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. అలాగే గోదావరిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇష్టానుసారంగా స్నానాలు నిర్వహిస్తున్నారు.

భారీ బందోబస్తు భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్

గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు భద్రా చలం ఏఎస్పీ సునీల్‌దత్ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడుతూ భద్రాద్రిలో నిమజ్జనానికి ఏ విధంగా ప్రవేశించాలి, ఏ విధంగా బయటకు వెళ్లాలి అనే రూట్ మ్యాపును సిద్ధం చేశామన్నారు. ముగ్గురు డీఎస్పీలు, ఐదుగురు సీఐలు, పది మంది ఎస్ఐలతోపాటు 200 మంది కానిస్టేబు ళ్ల బందోబస్తులో పాల్గొంటారని తెలి పారు. ఇప్పటికే 120 మంది ట్రైనీ కానిస్టే బుళ్లు గత ఆరు రోజులుగా భద్రా చలంలో విధులు నిర్వహిస్తు న్నారన్నారు.

అందుబాటులో లేని లాంచీలు మెట్ల పక్కనే నిమజ్జనం చేస్తున్న భక్తులు

గణేష్ నిమజ్జనంకోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గణేష్ విగ్రహాలను గోదావరిలో నిమజ్జనం చేసేందుకు అనువైన చోట లాంచీలు అందుబాటులో లేకపోవడంతో స్నాన ఘట్టాల మెట్ల పక్కనే గణనాథులను నిమజ్జనం చేస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే గణనాథులను గోదావరిలో నిమజ్జనం చేసేందుకు అధికార యంత్రాంగం బుధవారం రాత్రి వరకు తాత్కాలిక సిబ్బందిని ఎవరిని నియమించకపోవడంతో భక్తులే విగ్రహాలను మోసుకొని గోదావరిలో నిమజ్జనం చేస్తున్నారు.



నిమజ్జనానికి తీసుకొస్తున్న దృశ్యం



భద్రాచలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని నిమజ్జనానికి తీసుకొస్తున్న దృశ్యం

మరోసారి మనమే ప్రథమం

- ● జనవరి నుంచి నిన్నటి వరకు 470ప్రసవాలు
- ● తన రికార్డులను తానే తిరగరాస్తున్న భద్రాద్రి ఏరియా ఆసుపత్రి



భద్రాచలం: రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల రాష్ట్రస్థాయిలో అధిక ప్రసవాలను నిర్వహించి మరోసారి ప్రథమస్థానంలో నిలిచింది. నెలకు 91 ప్రస వాలను నిర్వహించాలనే లక్ష్యం ఉండగా భద్రాద్రి వైద్యశాల వైద్యులు ఆగస్టు 30నాటికి 470 ప్రసవాలు చేశారు. గత నెల 455ప్రసవాలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన భద్రాద్రి వైద్యశాల బుధవారం నాటికి 470 ప్రసవాలను వైద్యులు చేయడం విశేషం. 2015 అక్టోబర్‌లో 431 ప్రసవాలను చేసి భద్రాచలం వైద్యశాల అధికారులు రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలువగా.. 2016 అక్టోబర్‌లో 439 ప్రసవాలు చేసి రికార్డు సృష్టించారు. 2017 జూలైలో 455 ప్రసవాలు చేయడంతో మూడోసారి భద్రాద్రి వైద్యశాల ప్రథమస్థానంలో నిలువగా... ఆగస్టు 30 నాటికి 470 ప్రసవాలు చేయడంతో రాష్ట్రస్థాయిలో మరోసారి భద్రాద్రి ఖ్యాతి ఇనుమడించింది. ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా.ఎంవీ కోటిరెడ్డి, డా.మల్లేష్, డా.సరోజ, డా.భార్గవి, డా.శ్రావణిలతో కూడిన వైద్య బృందం ఈ రికార్డును సాధించారు.

రైతు బాంధవుడు కేసీఆర్

- ● రైతు కమిటీల్లో నెంబర్‌వన్‌గా నిలవాలి
- ● భవిష్యత్తు అవసరాల కోసం కరెంటుని నిల్వ చేసుకుంటున్నాం..
- ● ఖమ్మం జిల్లా పాలేరు నియోజకర్గ సమావేశంలో మంత్రి తుమ్మల



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఖమ్మం రూరల్: రాజ్యాధికారంపై ఇబ్బంది వచ్చినా రైతుకంట నీరు రాకుండా అన్నదాత తలెత్తుకుని బతకాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని.. కేసీఆర్ రైతు బాంధవుడు అని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా పరిధిలోని రామ్‌లీలా ఫంక్షన్ హాలులో బుధవారం పాలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రైతు కమిటీల్లో జిల్లాను రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలపాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో 15మంది, మండల స్థాయిలో 24మంది, జిల్లాస్థాయిలో 24మంది, రాష్ట్రస్థాయిలో 42మందితో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీల్లో మూడో వంతు మహిళలు, అన్ని సామా జిక వర్గాల రైతులు ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా 24గంటల కరెంటును, రైతుకు 9 గంటల కరెంటు అందించడం టీఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. ఇరిగేషన్ పనులకు రూ.50వేల కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కోటి ఎకరాల మాగాణి తెలంగాణ కావాలన్నదే కేసీఆర్ లక్ష్యమన్నారు. ఉగాది నాటికి ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ నీటిని అందించి మహిళల కష్టాలు తీర్చనున్నట్టు పేర్కొన్నారు. ఆడపిల్ల పుడితే రూ. 13వేలు, మగబిడ్డ పుడితే రూ. 12వేలు వారి ఖాతాలో జమచేసి ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందన్నారు. రెవెన్యూ రికార్డును సరిచేస్తేనే రైతు ఎవరి వద్దకు పోవాల్సిన అవసరం ఉండదనే ఉద్దేశ్యంతో రైతు కమిటీల ద్వారా భూసమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ఈ కమిటీలను వేయడం జరుగుతుందని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బ్యాంకు బ్యాలెన్స్‌లు ఏ విధంగా సెల్‌ఫోన్‌లో చూసుకుంటున్నారో అదేవిధంగా భూమి వివరాలను కూడా ఫోన్‌లో చూసుకునే విధంగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని, పరిశ్రమల శాఖ చైర్మన్ బేగ్, విత్తనాభివృద్ధి చైర్మన్ కొండబాల, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, జడ్పీ చైర్మన్ కవిత, మేయర్ పాపాలాల్, నియోజకవర్గ ఇన్‌చార్జి సాధు రమేష్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు గోపాల్, కార్యదర్శి పంతులునాయక్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బండి జగదీష్, కార్పొరేటర్ రామ్మూర్తినాయక్, జడ్పీటీసీ భారతి, యల్లయ్యనాయక్ పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ అధికారులతో

సీఎం సమావేశం

హాజరుకానున్న ఇరు జిల్లాల అధికారులు

ఖమ్మం వ్యవసాయం: క్షేత్రస్థాయిలో భూసర్వేలను నిర్వహించి వాస్తవ రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఫలాలను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న గ్రామ రైతు సమన్వయ సమితులపై ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు హైదరాబాద్ రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల నుంచి 100మంది వ్యవసాయశాఖ అధికారులు, ఏవోలు, ఏడీఏలు, డీడీఏ, జేడీఏ స్థాయి అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయశాఖ అన్ని వర్గాల అధికారులతో ముఖ్యమంత్రి నేరుగా సమీక్షా సమావేశం జరపడం ఇదే తొలిసారని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుకు మూకుమ్మడి ఆందోళన
- రేపు ఉద్యోగుల సామూహిక సెలవు
- జేఏసీ ఆధ్వర్యంలో విస్తృత పోరాటానికి సమాయత్తం

సీపీఎస్.. నో


అశ్వారావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల భవితకు సంబంధించి వారి మెడపై కత్తిలా వేలాడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేయాలనే డిమాండ్ ఉధృతమవుతోంది. దశలవారీ ఆందోళనల్లో భాగంగా ఇప్పటికే వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళనలు జరుగుతుండగా.. ఈ కార్యక్రమం మరింత ఉధృతం చేసేందుకు ఉద్యోగులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఏకంగా ఒకరోజు సామూహిక సెలవు పెట్టబోతున్నారు..!

- అశ్వారావుపేట రూరల్/ కొత్తగూడెం అర్బన్

సీపీఎస్ విధానం అంటే..?

సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగం చేసిన వ్యక్తి ఉద్యోగ విరమణ పొందిన తరువాత తన కుటుంబాన్ని పోషించుకోవటానికి ప్రభుత్వం నెలనెలా కొంత పెన్షన్ ఇస్తుంది. విరమణ పొందిన ఉద్యోగుల చివరి వేతనాన్ని బట్టి పెన్షన్ సౌకర్యం ఉండేది. దీని వల్ల ఇతర ప్రయోజనాలూ ఉండేవి. ప్రధానంగా అనారోగ్యంబారిన పడిన సమయంలో పెన్షన్ పథకం చాలా ఉపయోగం. కుటుంబ పెద్ద చనిపోయినా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఉంటుంది. అయితే.. 2004 సెప్టెంబర్ ఒకటిన కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ దానిస్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చింది. ఇందుకోసం జీవోలు 653, 654, 655 విడుదల చేసింది. వీటిప్రకారం.. 2004 సెప్టెంబర్ ఒకటో తేదీ తరువాత ఉద్యోగాల్లో చేరిన ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తించదు. కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం ప్రకారం ఉద్యోగం చేసే వ్యక్తి నెలనెలా తన వేతనంలో కొంతసొమ్మును జమచేస్తే ప్రభుత్వం మరికొంత సొమ్మును జతచేసి ఉద్యోగ విరమణ పొందే సమయంలో చెల్లిస్తుంది. ఆ తరువాత విశ్రాంతి పొందిన ఉద్యోగికి ప్రయోజనాలూ వర్తించవు. ఒక విధంగా సదరు విశ్రాంత ఉద్యోగికి, ప్రభుత్వానికి సంబంధంలేని సాధారణ వ్యక్తినే ఉంటారు. అంటే ఒక వ్యక్తి 36ఏళ్లపాటు సేవచేసినా కలిగే ప్రయోజనం శూన్యమనేది ఉద్యోగుల వాదన.

1న సామూహిక సెలవు..

నూతన పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెచ్చిన నాటినుంచి ఉద్యోగులు వ్యతిరేకిస్తూనే ఉన్నారు. తమకు ఉద్యోగ భద్రత లేదని, కనీస సదుపాయాలు లేవని, ఎవరైనా ఉద్యోగి మరణించినా సదరు కుటుంబానికి పెన్షన్ వచ్చే పరిస్థితి లేదని ఉద్యోగులు ఆందోళన చేపడుతూనే ఉన్నారు. అయితే.. ఆరంభంలో సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల సంఖ్య చాలా తక్కువగా ఉండటంతో సమస్యపై పెద్దగా ఎవరూ స్పందించలేదు. ఆ తరువాత ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరగటంతో వివిధ సంఘాలు మద్దతు తెలిపి ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి. దీంతో పాటు సీపీఎస్ ఉద్యోగులంతా రాష్ట్ర, జిల్లా, మండలస్థాయిలో కమిటీలు వేసుకుని పోరు ప్రారంభించారు. "సీపీఎస్ అంతం.. ఉద్యోగుల పంతం" అనే నినాదంతో ఉద్యోగ ఉపాధ్యాయులంతా ఆందోళనలకు దిగారు. ఇందులో భాగంగానే పెన్షన్‌ను తీసుకువచ్చిన సెప్టెంబర్ ఒకటో తేదీన సామూహిక సెలవుకు పిలుపునిచ్చాయి. ఇప్పటికే ఉపాధ్యాయులు, పీఆర్, ఆర్అండ్‌బీ, మండల పరిషత్ ఇలా అన్ని శాఖల్లోని ఉద్యోగులు అంతా సెలవు దరఖాస్తులను ఉన్నతాధికారులకు పంపారు. ఉద్యోగులంతా జిల్లా, డివిజన్‌స్థాయి, మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే 30న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు జరగ్గా.. 31న కార్యాలయాల ముందు నిరసన చేపట్టనున్నారు. టీఎన్‌జీవో, రాష్ట్ర సంఘాలు, జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన ఈఉద్యమానికి జీపీఎస్ ఉద్యోగులు మద్దతు ప్రకటించారు. ఆందోళనలో తాము భాగస్వాములం అవుతామని ఇప్పటికే ప్రకటించారు.


సామూహిక సెలవు కోరుతూ వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు (ఫైల్)

ఉమ్మడి జిల్లాలో దాదాపు 15వేల మంది..

2004 తరువాత ఎక్కువగా పోలీస్, విద్యాశాఖలోనే నియామకాలు ఎక్కువగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానంలో దాదాపుగా 1.20లక్షల మంది ఉద్యోగులు ఉండగా.. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం దాదాపు 15వేల మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో 4వేల మంది వరకు ఉపాధ్యాయులే ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో అటెండర్ నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు సీపీఎస్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారు. రానురానూ కొత్తగా వచ్చే ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో.. సీపీఎస్ ఉద్యోగుల సంఖ్య అనతికాలంలో దాదాపు 20వేల వరకు చేరే అవకాశం ఉన్నట్లుగా ఉద్యోగ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

ఉపశమనమైనా కలిగితే..

సీపీఎస్ విధానంపై ఇచ్చిన ఉత్తర్వులను పూర్తిగా రద్దుచేయటం కేంద్రప్రభుత్వ పరిధిలోని అంశం. అయితే.. రాష్ట్ర పరిధిలో అవకాశం ఉన్నంత వరకు మార్పులు చేసే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన జీవోల్లో ఒకటైన 653ను ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వమే రద్దుచేసింది. దీని ద్వారా ఉద్యోగులకు గ్రాట్యూటీ, ఫ్యామిలీ పింఛను వస్తుంది. ఈ సౌకర్యం ఆంధ్రప్రదేశ్‌లో అమల్లో ఉన్నా.. తెలంగాణ సర్కారు మాత్రం అమలు చేయట్లేదు. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర మనోవేధన చెందుతూ ఆందోళన బాట పట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని గ్రాట్యూటీ, ఫ్యామిలీ పింఛను అమలుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.. ప్రభుత్వం మిన్నకుండటంతో ప్రస్తుతం సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేయాలనే లక్ష్యంతోనే ఉద్యోగులు పోరుబాట పట్టారు.

పాతపింఛన్ విధానాన్నే ఉద్యోగులు కోరుకుంటున్నారు అంటే..

2004కు పూర్వం ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు పదవీ విరమణ గ్రాడ్యూటీ, డెత్ గ్రాడ్యూటీ, సర్వీసు గ్రాడ్యూటీ ఉండేది. జీపీఎఫ్ ఖాతాలో మెచ్యూరిటీ మొత్తానికి ఆదాయం పన్ను లేదు. పదవీ విరమణ ముందు మిగిలిన సెలవులను జీతంగా మార్చుకునే అవకాశం ఉంది. కాంపెన్సేషన్ పింఛన్, ఇన్‌వాలిడ్ పింఛన్, సూపర్ యాన్యుమేషన్, పదవీ విరమణ పింఛన్ ఉండేది. పదవీ విరమణ తర్వాత డీఏ పెరిగితే పింఛన్‌కు డీఏ కలుస్తోంది. ప్రావిడెంట్ ఫండ్ సదుపాయం ఉంటుంది. పింఛన్‌కు ప్రభుత్వం గ్యారెంటీగా ఉండేది. ఉద్యోగ సమయంలో ఒక రూపాయి జమ చేయాల్సిన పరిస్థితి లేదు. ఆరోగ్య భద్రత జీవిత కాలం లభిస్తోంది.

కొత్త పింఛన్ (సీపీఎస్)ను ఎందుకు ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు అంటే..

2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారికి సీపీఎస్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఉద్యోగి వేతనంలో 10శాతం (మూలవేతనం, డీఏ), ప్రభుత్వం దానికి 10శాతం కలిపి ఇస్తోంది. ఉద్యోగి పదవీ విరమణ సమయంలో జమ చేసిన మొత్తంలో 60శాతం తిరిగి చెల్లిస్తారు. దానిలో ఆదాయ పన్ను తీసుకుంటారు. 40శాతం యాన్యుటీ కొన్నక దీనిపై వచ్చే మార్కెట్ అధారిత ఆదాయం మాత్రమే ఉంటుంది. ప్రావిడెంట్‌ఫండ్‌కు అర్హత లేదు. ప్రభుత్వ గ్యారెంటీ లేదు. షేర్‌మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. మూల వేతనం, డీఏ నుంచి ప్రతినెల 10శాతం జమచేయాలి. 70 సంవత్సరాల వరకు కల్పిస్తారు. పింఛన్ శాశ్వత గుర్తింపు సంఖ్య (ప్రాన్) చాలా కాలంగా కేటాయించలేదు. దీని ప్రభావం పింఛన్‌పై పడుతుంది. కేంద్ర ప్రభుత్వం గ్రాడ్యూటీపై నిర్ణయం తీసుకున్న, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. భవిష్యత్‌లో ఎలాంటి పింఛన్ ఉండదు. ప్రభుత్వ ఉద్యోగులకు భవిష్య భరోసా ఉండాలంటే పాత పింఛన్ విధానమే ఉండాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

ఐదేళ్లు పదవిలో ఉండే వాళ్లకు ఇస్తూ..
జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు, అనంతారం



ఐదేళ్లు ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారికి పింఛను సౌకర్యం ఉన్నా.. దాదాపు 33ఏళ్లపాటు ప్రజలకు సేవలు అందించే ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేకపోవటం విచారకరం. ఉద్యోగుల జీవితాలకు ప్రతిబంధకమైన సీపీఎస్ విధానం తీసుకురావటమే పద్ధతికాదు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దుచేయాలి.

రద్దయ్యే వరకు పోరాటం..
లక్ష్మణ్, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు మనశ్శాంతి లేకుండా పోయింది. పోటీపడి ఉద్యోగాలు సాధించిన వారికి పింఛను విధానం లేకుంటే ప్రైవేటు ఉద్యోగాలే మేలన్న అభిప్రాయం కలుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సీపీఎస్‌పై ఆందోళన తీవ్రతరం చేశాం. ఉపశమనాలు అనేవి కాకుండా పూర్తిగా రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం.

తెలంగాణ ఉద్యమ తరహాలో..
హీరాలాల్, టీఎస్‌సీపీఎస్ఈఏ జిల్లా కార్యదర్శి



ఉద్యోగ భద్రతలేని సీపీఎస్ విధానం అంతమయ్యే వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించిన తరహాలోనే ఆందోళన కొనసాగిస్తాం. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఏకతాటిపై నిలిచి సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తాం. ఉద్యోగులంతా ఆందోళనల్లో భాగస్వాములుగా మారి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పాలి.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- ఖమ్మంలో ఉద్యోగ జేఏసీ నిరసన ప్రదర్శన, ధర్నా
- ఉద్యోగుల హక్కులను కేంద్రం హరిస్తోందని ఆగ్రహం


కలెక్టరేట్‌లో ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకుల నిరసన

ఖమ్మం కలెక్టరేట్: 'ఉద్యోగుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని కాంట్రి బ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను పద్ధతిని కొనసాగించాలని' ఉద్యోగ జేఏసీ నాయకులు పి.రామయ్య, ఏ.శ్రీనివాస రెడ్డి, రవీంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఎస్ రద్దుకోరుతూ బుధవారం ఖమ్మంలో ఉద్యోగ సంఘాలు భారీ ప్రదర్శన నిర్వహించాయి. కలెక్టరేట్, జిల్లా పరిషత్ ఉద్యోగులు, ఎన్నెస్పీ, నీటిపారుదలశాఖ వంటి 30 శాఖల ఉద్యోగులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడు తూ... సీపీఎస్ విధానం ప్రభుత్వ ఉద్యోగులకు తీరని నష్టాన్ని కలిగిస్తోందన్నారు. ఉద్యోగ సంఘాలు పలుమార్లు కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ అభ్యంతరాలను వెల్లడిస్తున్నా.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. దీనికి తోడు.. మరణించిన రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం తరపున చెల్లించకూడదనే నిర్ణయం దారుణమని అన్నారు. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తొలుత మోటారు సైకిళ్ల ర్యాలీ కలెక్టరేట్ నుంచి బయల్దేరి వైరా రోడ్ మీదుగా, బస్‌డిపో గట్టయ్య సెంటర్ నుంచి తిరిగి కలెక్టరేట్‌కు చేరుకుంది. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్వో శివశ్రీనివాస్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రాసా నాయకులు కె శ్రీనివాసరావు, నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోడి లింగయ్య, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ జనరల్ సెక్రటరీ మల్లెల రవీంద్రప్రసాద్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి వేల్పుల విజేత, టీజీవో కార్యదర్శి కస్తాల సత్యనారాయణ, టీఎన్జీవో పట్టణ నాయకులు వల్లోజి శ్రీనివాసరావు, ఆర్వీఎస్ సాగర్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రమణయాదవ్, బుల్లెట్ శ్రీను, ఎం శ్రీనివాసరావు, కిశోర్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసరావు, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు జి శేషప్రసాద్, నవాబ్‌పాషా, ఆల్బర్ట్, రమేష్, నాల్గోతరగతి ఉద్యోగ సంఘాల నాయకులు కె అచ్చయ్య, నాగేశ్వరరావు, బిక్కు, పెన్షనర్స్ సంఘం నాయకులు గుజ్జరు పండరీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న గోదావరి నీటిమట్టం


స్నానఘట్టాల వద్దకు చేరిన నీరు

భద్రాచలం: ఎగువ భాగాన కురిసిన భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపి పెరుగుతోంది. మంగళవారం సాయంత్రం 17 అడుగులున్న గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 25 అడుగులకు చేరింది. ఇది మరికొద్దిగా పెరిగి అనంతరం నిలకడ కానుందని అధికారులు పేర్కొంటున్నారు. ఎగువన ఉన్న ఇంద్రావతి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు పడటంతో గోదావరి నీటిమట్టం పెరిగింది. ప్రస్తుతం పేరూరు వద్ద గోదావరి నీటిమట్టం తగ్గుతుండగా దుమ్ముగూడెం, భద్రాచలం వద్ద స్వల్పంగా పెరుగుతోంది. బుధవారం భద్రాచలం గోదావరి నిమజ్జన ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయకపోవడం పట్ల సర్వత్రా ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. అలాగే గోదావరిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇష్టానుసారంగా స్నానాలు నిర్వహిస్తున్నారు.

ఇదేం మాయ..!

- కౌంటర్లలో 400 లడ్డూల లోటు..?
- ఉద్యోగితో డబ్బు కట్టించిన భద్రాద్రి దేవస్థానం అధికారులు


భక్తులకు విక్రయించే లడ్డూ

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో సరికొత్తగా లడ్డూల లోటు తెరపైకి వచ్చింది. రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు విక్రయించేందుకు నిత్యం లడ్డూలను సిద్ధం చేసి కౌంటర్లకు సరఫరా చేస్తుంటారు. అందులో సుమారు 400 లడ్డూలు తక్కువగా వచ్చినట్లు దేవస్థానం ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్‌కు సమాచారం అందడంతో.. వెంటనే దీనిపై విచారణ జరపాలని రామాలయ పర్యవేక్షకుడిని ఆదేశించారని సమాచారం. దీంతో బుధవారం ఉదయం లడ్డూలను లెక్కించగా సుమారు 400 లడ్డూలు తక్కువగా వచ్చినట్లు తెలిసింది. దీంతో వాటికి సంబంధించిన సొమ్మును సంబంధిత ఉద్యోగి నుంచి దేవస్థానం అధికారులు వసూలు చేసినట్టు సమాచారం. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వాస్తవానికి దేవస్థానం విక్రయించే రూ.15ల లడ్డూ బరువు 80 గ్రాములుండాల్సి ఉండగా దేవస్థానం అధికారులు తయారు చేసిన లడ్డూల బరువు కాంటాలో చూస్తే కొన్ని లడ్డూలు 85 నుంచి 90గ్రాముల మధ్య ఉన్నట్లు తెలిసింది. దీంతో కావాలనే ఎవరైనా తెర వెనుక ఉండి చేశారా అనే అనుమానాలను దేవస్థానానికి చెందిన పలువురు ఉద్యోగులు అంతర్గతంగా వ్యక్తం చేస్తున్నారు.

అమ్మో లడ్డూ విభాగమా....?

దేవస్థానంలో లడ్డూ విభాగంలో బాధ్యతలు నిర్వహించాలంటేనే దేవస్థానం ఉద్యోగులు హడలెత్తుతున్నారు. దశాబ్దంన్నర కాలంగా దేవస్థానంలో లడ్డూ కౌంటర్లో బాధ్యతలు నిర్వహించి చేతిలో డబ్బులు కట్టకుండా బయటకు వచ్చిన వారు లేరంటే అతిశయోక్తి కాదు. అయితే ఇందులో కొందరు చేతివాటం ప్రదర్శించిన వారు ఉన్నా మరికొంత మంది జరిగిన నష్టం ఏమిటో కూడా తెలుసుకునే లోపే భారీ మొత్తాల్లో దేవస్థానానికి డబ్బులు చెల్లించిన సందర్భాలున్నాయి. రెండు నెలల్లో ఇలా ఇరువురు ఉద్యోగులు లడ్డూల కొరత రావడంతో తమ డబ్బులను దేవస్థానానికి చెల్లించాల్సి వచ్చిందని దేవస్థానం ఉద్యోగులే అంతర్గతంగా పేర్కొంటున్నారు. దీంతో అసలు లడ్డూ విభాగంలో పని చేయాలంటేనే దేవస్థానం ఉద్యోగులు హడలెత్తుతున్నారు. అధికారుల ఉత్తర్వులతో పనులు చేయాల్సి వచ్చినా చివరకు క్రమశిక్షణ చర్యలకు గురవుతున్నారని తెలుస్తోంది.

ఇంకా మాన్యువల్ విధానమేనా?

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న నేటి కాలంలో భద్రాద్రి దేవస్థానంలో లడ్డూల విక్రయాల్లో ఇంకా మాన్యువల్ విధానంనే అనుసరిస్తుండటం గమనార్హం. అయితే ఇక్కడ ఈ విధానాన్ని అమలు చేయడంతో కొందరు సిబ్బందికి ఆర్థికంగా లబ్ధి చేకూరుతుండగా మరికొందరు నష్టపోతున్న సందర్భాలున్నాయి. వీటిని నిరోధించేందుకు ఆన్‌లైన్ టికెటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే ఏపీలోని విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో అమల్లో ఉన్న విధానం(ఇడ్లీపాత్ర మాదిరి) లడ్డూల తయారీకి వినియోగిస్తే దేవస్థానం ఉద్యోగులకు ఆర్థిక అవస్థలు తప్పే అవకాశాలున్నాయి. లేదంటే కొందరు చేస్తున్న అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

చేప పిల్లల పంపిణీకి సర్వం సిద్ధం

- ఉచిత కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి
- 2న ప్రారంభించనున్న మంత్రి తుమ్మల

ఖమ్మం వ్యవసాయం: చేప పిల్లల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఖమ్మం జిల్లాలోని 1,166 జలాశయాల్లో రూ.3.71 కోట్లతో చేప పిల్లలను వదిలేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. వచ్చే నెల రెండో తేదీన మంత్రి తుమ్మల చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నది. జిల్లాలో మొత్తం 1162 చెరువులు ఉన్నాయి. మరో నాలుగు రిజర్వాయర్లు (పాలేరు, బేతుపల్లి గంగారం, లంకాసాగర్, వైరా) ఉన్నాయి. వీటి ద్వారా ఏడాదికి ఆరు నుంచి ఎనిమిది వేల టన్నుల వరకు మత్స్య సంపద ఉత్పత్తి అవుతోంది. ఈ మొత్తాన్ని 20వేల టన్నుల వరకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు మత్స్యశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో జిల్లాలో చేపల మార్కెట్లను పెంచే దిశగా జిల్లా యంత్రాంగం ప్రణాళికలు తయారు చేస్తోంది.

మంత్రి తుమ్మల ప్రారంభిస్తారు..
- ఖమ్మం జిల్లా మత్స్యశాఖాధికారి హనుమంతరావు




చేప పిల్లల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని లంకాసాగర్‌లో ఈ నెల 2న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో మత్స్య సంపద మరింత అభివృద్ధి చెందుతుంది. సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు.

వర్షం తెచ్చిన తంటా..

ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో ఖమ్మం జిల్లా వైరా మండలంలోని పెసర రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎడతెరపి లేకుండా రోజూ ఏదో ఒకసమయంలో వర్షాలు కురవడంతో కోతకు వచ్చిన పెసర కాయ మొత్తం తడిసిపోయింది. తప్పని పరిస్థితుల్లో యంత్రాలతో కోసిన పెసలను ఆరబెట్టుకునేందుకు కూడా ఎండ లేకపోవడంతో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఈ పరిస్థితుల్లో చివరకు కూలర్లు, ఫ్యాన్ల సహాయంతో పెసలను ఆరబెడుతున్నారు. కేవలం బుధవారం మాత్రమే వర్షం రాలేదు. ఇప్పటికే.. పెసలు రంగుమారడతో ఆవేదనకు గురవుతున్నారు.

- వైరా


రంగుమారిన పెసలు

కూలర్‌తో పెసలు ఆరబెట్టిన దృశ్యం

పింఛన్ విద్రోహదినంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొనాలి

జూలూరుపాడు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సెప్టెంబరు ఒకటిన చేపడుతున్న సామూహిక సెలవులతో నిరసనను తెలియజేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.యుగేందర్, బి.దేవేందర్‌లు కోరారు. బుధవారం జూలూరుపాడులో ఉపాధ్యాయులు ఎంఈవో వెంకట్‌ను కలిసి సామూహిక సెలవుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో 75 మంది ఉపాధ్యాయులు, వీఆర్‌వోలు, గ్రామ కార్యదర్శులు సామూహిక సెలవులో పాల్గొంటున్నట్లు తెలిపారు. పాత విధానాన్ని రద్దు చేసేవరకు ఉద్యమింస్తామన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: ఆనందోబ్రహ్మ
- మహేశ్వరి: అర్జున్‌రెడ్డి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
బుధవారం డ్యూటీ డాక్టర్
మాలతి రూబీజాక్సన్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 30న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 6న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	35
పచ్చిమిర్చి	30	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	35
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	30	చామగడ్డ	50
కాకరకాయ	30	అలుగడ్డ	20
బోడకాకర	120	క్యారెట్	70
బీరకాయ	25	తెల్లవంకాయ	40
దొండకాయ	20	తోటకూర	3
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	15	చుక్కకూర	3
సొరకాయ	15	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

త్రీఆర్స్ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలి

● జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచారి



హెచ్‌ఎంల సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో హయగ్రీవాచారి

జూలూరుపాడు: వెనుక బడిన విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన త్రీఆర్స్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో పగడ్బందీగా అమలు చేయాలని డీఈవో ఎన్‌సీహెచ్.హయగ్రీవాచారి తెలిపారు. బుధవారం జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో కనీస సామర్థ్యాలను సాధించకుండా వెనుకబడడంతో పై తరగతుల్లో కూడా ఆశించిన స్థాయిలో రాణించడం లేదని, దీనిపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో భోధన సాగుతోందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థుల్లో అదిక శాతం పేదవారే ఉంటారని, దానిని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేయాలని కోరారు. విద్యార్థుల ఆధార్ నెంబర్లను త్వరతిగతిన ఆన్‌లైన్ చేయడంతో పాటు, ఎంతమంది విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని వినియోగించుకుంటున్నారో ప్రతీరోజు ఉదయం 10 గంటలకల్లా ఎస్‌ఎంఎస్‌ల ద్వారా తెలియజేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. సమావేశంలో ఎంఈవో జి.వెంకట్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జెట్టి రాంబా బు, బాలాజీ, ఆదినారాయణ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

'జెన్‌కోపై ప్రత్యక్ష పోరాటం'

కేటీపీఎస్(పాల్వంచ): ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన జెన్‌కోపై ప్రత్యక్ష పోరాటం తప్పదని మానస అకాడమీ డైరెక్టర్ తమ్మారెడ్డి ప్రభుకుమార్ హెచ్చరించారు. 14వవార్డుకు చెందిన యువకులతో కలిసి ఆయన బుధవారం జెన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్ రాధాకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. 1964 నుంచి కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి అభివృద్ధిపనులు చేపట్టలేదని దీనిమూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. , సీఎస్‌ఆర్ నిధుల వినియోగానికి సంబంధించి, ఎంతమంది నిర్మాణ కార్మికులను ఉద్యోగులుగా తీసుకున్నారో పూర్తి సమాచారాన్ని తమకు 10రోజుల్లో ఇవ్వాలని లేకపోతే అందుబాటులో లేకపోతే సమాచారం తెప్పించుకొని ఇవ్వాలని లేకపోతే ప్రజలచేత ప్రత్యక్ష ఆందోళనలకు పూనుకుంటామని వినతిపత్రంలో హెచ్చరించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో స్థానిక వార్డు ప్రజలు నామా ప్రసాద్, కాల్వ సర్వేష్, కె వెంకన్న, బి వెంకటేశ్వర్లు, వినోద్, దుర్గ పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయించండి: సీపీఐ



సింగరేణి మెయిన్ హాస్పిటల్‌కు వెళ్లే రహదారిని చూపుతున్న సీపీఐ నాయకులు

కొత్తగూడెం టౌన్: జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రధాన రోడ్లన్నీ వర్షాలకు దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేయించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెంలోని ప్రధాన రోడ్లయిన సింగరేణి మెయిన్ హాస్పిటల్, భజన మందిరం, సూర్యా ప్యాలెస్ ప్రాంతాల్లో రోడ్లను సీపీఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెంలో ప్రధాన రోడ్లు గుంతలుగా మారడంవల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సింగరేణి మెయిన్ హాస్పిటల్‌కు వెళ్లాలంటే రోగులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ కావడం వల్ల కార్మిక ప్రాంతాల నుంచి 104, 108 అంబులెన్స్ వాహనాల్లో రోగులు వస్తూ ఉంటారని తెలిపారు. దీంతో పాటు రోడ్ల వెంబటి విద్యుద్దీపాలు లేకపోవడంతో అంధకారంలో ప్రజలు నడుస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో కుక్కల బెడ ద అధికమైందని, దీనిపట్ల తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సీపీఐ నాయకులు ఎండీ. హనీఫ్, బెజవాడ సత్యనారాయణ, పోగుల కోటేశ్వర రావు, యాకుబ్, సంగు శ్రీకాంత్, రామగిరి మల్లేష్, గోనె సురేష్, తుమ్మ నర్సయ్య, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులను చెల్లించాలని కూలీల ధర్నా



ఎంపీడీవోకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కొత్తగూడెం టౌన్: ఉపాధి హామీ పథకంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలనే డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, లక్ష్మీదేవిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపీడీవో మనోహర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోతు కృష్ణ మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో ఎంతో శ్రమించి పని చేస్తున్న కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పనులు చేసిన కూలీలకు సకాలంలో డబ్బులు అందక పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేగళ్ల, బంగారు చెలక, సీతరాంపురం, అనిశెట్టిపల్లి తదితర ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా లబ్ధిదారులు నిర్మించుకుంటున్న మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించకపోవడంతో అనేక మంది అప్పుల పాలవుతున్నారని ఆరోపించారు.

తక్షణంగా బిల్లులు చెల్లించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామ న్నారు. కార్యక్రమంలో నల్లమల సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లావుడ్యా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని ర్యాలీ

కొత్తగూడెం టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ బుధవారం కొత్తగూడెం పట్టణంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పోస్టాఫీస్ సెంటర్ నుంచి ముర్రేడు బ్రిడ్జి తిరిగి కలెక్టర్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయులను ఉదేశించి టీజీవో, టీఎన్‌జీవో, డ్రైవర్ అసోసియేషన్, నాల్గవ తరగతి సిబ్బంది నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటిన ఉద్యోగులు మూకుమ్మడిగా సామూహిక సెలవులు పెడుతున్నట్టు వివరించారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఏళ్లు గడిచినా రావలసిన బెనిఫిట్స్ రాకపోవడంతో ఉద్యోగులు ఆందోళనలు చెందుతున్నారని వివరించారు. సీపీఎస్ విధానం రద్దుచేసే వరకు దశల వారీగా తాము నిరసన కార్యక్రమాలు చేపడ తామని స్పష్టం చేశారు. సీపీఎస్‌ను రద్దుచేసి తిరిగి పాత విధానాన్నే కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీజీవో నాయకులు సంగం వెంకట పుల్లయ్య, భాస్కర్, కృష్ణారావు, ఎస్.శ్రీనివాసరావు, టీఎన్‌టీవో నాయకులు అమరనేని రామారావు, విజయలక్ష్మి, డ్రైవర్ సంఘ నాయకులు వనమా శ్రీనివాసరావు, నాల్గవ తరగతి ఉద్యోగ సంఘాల నాయకులు షేక్ మహబూబ్ అలీ, టీటీయు సంఘ నాయకులు బాలు, కిరణ్ కుమార్, టీచర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పాలిటెక్నిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, మధుకర్, క్రాంతి కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీలో జిల్లా ద్వితీయ స్థానం

ఆర్‌బీఎస్‌కె జిల్లా కో-ఆర్డీనేటర్ వినోద్



మాట్లాడుతున్న ఆర్‌బీఎస్‌కె జిల్లా కో-ఆర్డీనేటర్ వినోద్

జూలూరుపాడు: మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీలో రాష్ట్రంలోనే జిల్లా ద్వితీయ స్థానంలో ఉందని ఆర్‌బీఎస్‌కె జిల్లా కో-ఆర్డీనేటర్ పోటు వినోద్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1.98 లక్షల మంది చిన్నారులకు వ్యాక్సిన్‌ను అందించినట్లు తెలిపారు. బుధవారం జూలూరుపాడులోని పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పది రోజుల పాటు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సిబ్బంది సందర్శించి వ్యాక్సిన్‌ను వేశామన్నారు. జిల్లాలో 2.66 లక్షల మంది చిన్నారులకు వ్యాక్సిన్‌ను అందించాలని లక్ష్యం పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 1.98 లక్షల మంది చిన్నారులకు వ్యాక్సిన్‌ను పంపిణీ చేశామని, ఇంకా 68 వేల చిన్నారులకు అందించాల్సి ఉందన్నారు. గ్రామాలలో గుర్తించిన చిన్నారులకు వచ్చే నెల 15వ తేదీ నుంచి అవుట్ రీచ్ ప్రొగ్రామ్‌లో భాగంగా వైద్య సిబ్బంది గ్రామాలలో పర్యటించి వ్యాక్సిన్‌ను అందించఉననట్టు తెలిపారు.

వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమంలో 472 మంది వైద్య సిబ్బందితో పాటు, 1485 మంది ఆశా కార్యకర్తలు పాల్గొంటున్నారని తెలిపారు. జూలూరుపాడు మండలంలో 8263 మంది చిన్నారులకు అందించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 5298 మందికి అందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సీహెచ్‌వో పాపయ్య, వైద్యులు శ్రీధర్, గీతా తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్‌లో 'గులాబీ' యూనియన్ ప్రచారం

కేటీపీఎస్(పాల్వంచ): రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో తొలిసారిగా ఎన్నికల గాదాలోకి దిగిన టీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మికసంఘం (టీఆర్వీకేఎస్)ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బుధవారం కేటీపీఎస్ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో పూజలు ప్రారంభించి కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో ప్రచారం నిర్వహించారు. కార్మికులకు గులాబీ కండువాలు కప్పుతూ తమ ఎన్నికల గుర్తుఅయిన విద్యుత్ బల్బుకు ఓటువేయాలని కరపత్రాలు పంచారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డోలి శ్రీనివాస్, జెన్‌కో అధ్యక్షుడు చారుగండ్ల రమేష్ నేతృత్వంలో నిర్వహించిన ప్రచారంలో దంచనాల రాంబాబు, తోట కోటేశ్వరరావు, అంజంరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గణపతి నవరాత్రోత్సవాలు


పాల్వంచ వర్తక సంఘం మండపంలో పూజల దృశ్యం


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జలగం


జూలూరుపాడులో గణనాథున్ని ఊరేగిస్తున్న దృశ్యం

పాల్వంచ టౌన్: పట్టణ పరిధిలో గణపతి నవరాత్రోత్సవాలు ఆరో రోజు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. అయా మండపాల్లో పలు విధాల పూజలు నిర్వహిస్తున్నారు.

వర్తకసంఘ వినాయక మండపంలో.. శాస్త్రీరోడ్డు వర్తకసంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపంలో వాసవి, వనితక్లబ్, వర్తకసంఘం ఆధ్వర్యంలో గణనాధునికి 1108 రవ్వ లడ్డులతో నైవేద్యం సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించారు. 33శక్తి పీఠాలకు చెందిన అమ్మవార్లకు కూడ మండపంలో ప్రతిష్టించి మహిళాభక్తులు విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా 108 మంది మహిళా భక్తులు లలితా అమ్మవారి పారాయణం చేశారు.

పోస్టాఫీస్ సెంటరు మండపంలో.. పోస్టాఫీస్ రోడ్డులో ఏర్పాటు చేసిన గణేష్‌మండపం వద్ద గణపతి, నవగ్రహ హోమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించారు.

రాహుల్‌గాంధీనగర్‌లో.. రాహుల్‌గాంధీనగర్ ఆదర్శ వెల్ఫేర్ సొసైటీ వారు నెలకొల్పిన గణపతి మండపంలో గణపతి హోమంతోపాటు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళాభక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కేఎస్‌పీరోడ్డు పాల్వంచ యూత్‌వారు ఏర్పాటు చేసిన మండపం వద్ద కూడ గణపతిహోమం నిర్వహించారు. దమ్మపేట సెంటరు, జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు కనగాల అనంతరాములు ఏర్పాటు చేసిన మండపం, అంబేద్కర్ సెంటరు, రాంనగర్, సబ్‌స్టేషన్ ఏరియా, శ్రీనగర్, గట్టాయిగూడెం, నటరాజ్ సెంటరుతోపాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటైన గణేష్ మండపాల్లో పలు రకాలైన విశేష పూజలు నిర్వహించారు.

కొత్తగూడెం సాంస్కృతికం: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని కొత్తగూడెంలోని శ్రీ విజయవిఘ్నేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన ప్రత్యేకపూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జలగం వెంకటరావు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే ను ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. గణేషుని నగర సంకీర్తన మహోత్సవాన్ని ఎమ్మెల్యే జలగం వెంకటరావు ప్రారంభించారు. ఈ నగర సంకీర్తన పట్టణ ప్రధాన వీధుల్లో కోలాటాలు, డప్పునృత్యాల మధ్య వైభవంగా సాగింది. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పులిగీత, ఎంపీపీ బాణోత్ కేస్లీ, ఆలయ ఇవో రజినికుమారితోపాటు టీఆర్ఎస్ నాయకులు జీవీకె. మనోహర్, సోమరాజు రాంమనోహర్, కొట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణనాధునికి వివిధ గ్రామాలలోని ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆరో రోజు మండలంలోని జూలూరుపాడు, వెంగన్నపాలెం, గుండెపుడి, పీఎన్‌పురం, కాకర్ల తదితర గ్రామాలలోని గణేష్ మండపాలలో ప్రతిష్టించిన గణనాధునికి భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గణేష నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జూలూరుపాడులోని కృష్ణుని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అభిషేకాలను నిర్వహించి 108 బిందెలతో శివలింగానికి జలాభిషేకాన్ని చేసి తమ భక్తిని చాటుకున్నారు. జూలూరుపాడులోని హైస్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన గణనాధున్ని 6వ రోజు పుర వీధుల్లో ఊరేగింపు చేసి నిమజ్జనానికై తరలించారు.

1535 కృషితోనే కార్మికులకు విలీన జాబితాలో స్థానం

కేటీపీఎస్(పాల్వంచ): కేటీపీఎస్‌లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారికి విలీన జాబితాలో స్థానం కల్పించాలని 1535 రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎ వజీర్ జెన్‌కో అధికారులను కలవటం వల్లే 624మందికి కొత్తగా స్థానం లభించిందని 1535అనుబంధ కాంట్రాక్టు కార్మికసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి పీవీ వెంకటేశ్వరెడ్డి పేర్కొన్నారు. పాల్వంచలోని కేటీపీఎస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రాములు, బషీర్, వీరస్వామి, రహ్మతుల్లా, బండి యుగందర్, నర్సిరెడ్డి, మురళి, రామకృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, పీవీ సురేష్, నాగేశ్వరావులు పాల్గొన్నారు.

కిన్నెరసానిలో పోలీసు స్టేషన్‌కు ఏర్పాట్లు

పాల్వంచ రూరల్: మండలంలోని కిన్నెరసానిలో రూరల్ పోలీసుస్టేషన్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. అక్కడ ఉన్న గిరిజన క్రీడల పాఠశాలలో వసతులు ఉండటంతో అక్కడే ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. పాఠశాలకు మరమ్మతులు చేశారు. కిన్నెరసాని ప్రధాన సెంటర్ నుంచి కొద్దిదూరంలో క్రీడల పాఠశాల ఎగువ భాగాన కళాశాల, పర్యాటక కేంద్రం, జలాశయం ఉండటంతో క్రీడల పాఠశాలలను ఎంపిక చేశారు. పోలీసులు నివాసం ఉండేందుకు ఇక్కడ క్వార్టర్స్ లేక పోవడంతో పాల్వంచలోనే ఉండే అవకాశాలు ఉన్నాయి. మరో నెల రోజుల్లో రూరల్ పోలీసుస్టేషన్‌ను కిన్నెరసానికి తరలిస్తున్నట్లు ఎస్ఐ బి.సత్యనారాయణ తెలిపారు.

ముగిసిన క్రికెట్ జట్టు ఎంపిక

పాల్వంచ టౌన్: రాష్ట్రస్థాయి క్రికెట్ 20-20 జట్టు అండర్ -14, 19 విభాగాల్లో ఎంపికలు బుధవారంతో ముగిశాయి. న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాల మైదానంలో జరిగిన పోటీల్లో అండర్ -14 విభాగంలో నా గేంద్రబాబు, సతీష్, ముహమ్మద్ మసూద్, అబ్దుల్ రహ్మాన్, కార్తీక్, జశ్వంత్, సాయి సందీప్, నరేంద్ర, యజ్ఞ ప్రణీత్, తేజారెడ్డి, ఆర్య నాయక్, షేక్ రయ్యాన్, అండర్ -19 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు లోకేష్, మోహిత్, వశిష్ట, ప్రేమ్, ముహమ్మద్ ఖాజా, సుమంత్, వినోద్, వినయ్, సాయి కిరణ్‌లు ఎంపికయ్యారని జిల్లా జట్టు కార్యదర్శి సతీష్ తెలియజేశారు. ఎంపికైన జట్టు సెప్టెంబర్ 4, 5, 6 తేదీల్లో రెండు రాష్ట్రాల స్థాయిలో గుంటూరు క్రీడా మైదానంలో జరిగే పోటీల్లో పాల్గొనున్నారు.

రేపు సీపీఎస్ రద్దుకోసం ధర్నా

లక్ష్మీదేవిపల్లి: 2004 సెప్టెంబర్ 1వ తేదీ తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయుల, ఉద్యోగులకు సీపీఎస్ అమలు చేయడం వల్ల నష్టపోతున్నారని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రాజు, రాందాస్ తెలిపారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి పాఠశాలలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.శుక్రవారం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. లక్షా25వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ విధానం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శులు ఎన్. కృష్ణ, ఎన్. వెంకటేశ్వర్లు, ఎం. రాజయ్య, ఎస్. వెంకటేశ్వర్లు, కే. జానకి, సురేష్‌బాబు, ఎం. రాజు, బి. బిచ్చు, సాంబమూర్తి, రాంబాబు, దాస్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ దిష్టిబొమ్మ దహనం


టీఆర్ఎస్వీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కొత్తగూడెం అర్బన్: ఇల్లెందు పట్టణంలో వామపక్ష విద్యార్థిసంఘ నాయకులు కాళంగి హరికృష్ణ, హరీష్, పృద్వీ, సాంబాలపై టీఆర్ఎస్వీ నాయకుల దాడిని ఖండించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు తెలిపారు. బుధవారం దాడికి నిరసనగా కొత్తగూడెం బస్టాండ్ సెంటరులో టీఆర్ఎస్వీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, జేడి. చంటి, మంజుల మాట్లాడుతూ .. ఇల్లెందులో వామపక్షాల విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో బంద్ ప్రచారం నిర్వహిస్తుండగా టీఆర్ఎస్వీ నాయకులు దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. కార్యక్రమంలో ఫయిం, రాజు, ఉపేందర్, శ్రీకాంత్, కృష్ణార్జున, శివ పాల్గొన్నారు.

'సమైక్యంగా ముందుకు సాగుదాం'

పాల్వంచ టౌన్: వర్గ విబేధాలు లేకుండా సమైక్యంగా కలిసి ముందుకు సాగుదామని తెలంగాణ విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ కాపర్తి వెంకటాచారి పిలుపునిచ్చారు. బుధవారం రాంనగర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి ఆదేశానుసారం ఈ సంఘం పనులు చేపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి మద్దతుగా ఎళ్లవేళలా సంఘం పని చేస్తుందని స్పష్టం చేశారు. స్పీకర్ చొరవతో వెనుకబడిన విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధికై ప్రభుత్వం ఇటీవల రూ.200కోట్లు కేటాయించిందన్నారు.త్వరలో రుణాలు అర్హులైన వారికి అందుతాయన్నారు. కార్యక్రమంలో పలు మండలాల నాయకులతోపాటు స్థానిక సంఘ నాయకులు నాంపల్లి మురళీ, ప్రభాకరాచారి, మోత్కూరి రవి, పాల్గొన్నారు.

డీఈవోకు సన్మానం


డీఈవోకు సన్మానం చేస్తున్న దృశ్యం

జూలూరుపాడు: జిల్లా విద్యాశాఖ అధికారి హయగ్రీవాచారి ఈ నెల 31న పదవి విరమణ పొందుతుండడంతో వివిధ ఉపాధ్యాయ సంఘాల, పలు పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం సన్మానం చేశారు. జూలూరుపాడులోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈవోకు మండల విద్యాశాఖ అధికారి .వెంకట్, పీఆర్‌టీయు, టీఎస్‌యూ టీఎఫ్, టీటీటీఎఫ్, టీటీయు, టీపీటీఎఫ్ సంఘాల నాయకులతో పాటు, పలు పాఠశాలలోని ఉపాధ్యాయులు శాలువలు కప్పి మెంమోటోలను అందజేశారు.

పాల్వంచలో పరిటాల, కోనేరు జయంతి వేడుకలు


పరిటాల, కోనేరు జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

పాల్వంచ: మాజీమంత్రులు, టీడీపీ నేతలు పరిటాల రవీంద్ర, కోనేరు నాగేశ్వరరావు జయంతి వేడుకలను బుధవారం పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా కాలనీలోని పరిటాల విగ్రహానికి టీడీపీ పట్టణ అధ్యక్షుడు జీవీ కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ కార్యాలయంలో కోనేరు నాగేశ్వరరావు చిత్రపటానికి ఎంపీపీ భూక్యా అరుణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీడీపీని బలోపేతం చేయటంలో పరిటాల, కోనేరు కృషి ఎంతో ఉందన్నారు.

వారి అడుగుజాడల్లో కార్యకర్తలు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా, పట్టణ నాయకులు కాపా కృష్ణమోహన్, వడ్లమూడి పూర్ణ, పాటిబండ్ల అభినవ్, పల్లోతు కుటుంబరావు, యలమర్తి అప్పారావు, బత్తిని దుర్గారావు, కత్తి శ్రీనువాస రావు, కొత్త రామారావు, కుంటమక్కల శ్రీను, మొగిలి, నాగరాజు, నరసింహారావు, నెహ్రూ, నాగయ్య, శ్రీనుపాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఇల్లెందురూరల్‌: మండలంలోని సుదిమళ్ల పంచాయతీ సత్యనారాయణపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్‌ చీమల నాగరత్నమ్మ శంకుస్థాపనలు నిర్వహించారు. టీఎ్‌ఫసీ నిధులతో సీసీ, డ్రైనేజీ పనులకు శంఖుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కనకదుర్గ, మండల కో ఆప్షన్‌ సభ్యులు ఎండీ. జానీ, వీకే. వెంకయ్య, రవీందర్‌నాయక్‌ పాల్గొన్నారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- ఆనందో బ్రహ్మ
లలిత్‌ కళామందిర్‌	- జయ జానకి నాయక
శ్రీ సీతారామ	- అర్జున్‌రెడ్డి

మంత్రుల దృష్టికి ఏజెన్సీ సమస్యలు

● పరిష్కరించాలని ఎన్డీ ప్రజాప్రతినిధుల డిమాండ్‌


మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ

ఇల్లెందురూరల్‌: దశాబ్దాలుగా ఇల్లెందు ఏజెన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర మంత్రులు పరిష్కరించాలని న్యూడెమోక్రసీ ప్రజాప్రతినిధులు డిమాండ్‌ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇల్లెందు మండలంలో గురువారం పర్యటిస్తున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, జోగురామన్నలు ఏజన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దశాబ్దాలుగా పోడు నమ్ముకొని సాగుచేస్తున్న గిరిజనులకు నేటి వరకు అటవీ హక్కుల పత్రాలు అందక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాలు లేని గిరిజనులపై ఫారెస్ట్‌ అధికారులు దాడులు చేసి పంటలను సాగుచేయనీవ్వకుండా ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రులు కృషిచేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చంద్రఅరుణ, సర్పంచ్‌లు మోకాళ్లకృష్ణ, వాంకుడోత్‌ బీంజీ, జోగకాంతారావు, కల్తీ సుభద్ర, వాంకుడోత్‌ సరోజిని, ఉప సర్పంచ్‌ ఉపేంద్ర, పీఏసీఎస్‌ అధ్యక్షులు కిరణ్‌, డీసీసీబీ డైరెక్టర్‌ జనగం కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష మొక్కల హరితహారానికి శ్రీకారం

● నేడు లచ్చగూడెంలో మంత్రులతో ప్రారంభం

● విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కోరం కనకయ్య


హరితహారం మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

ఇల్లెందు: ఇల్లెందు అటవీ ప్రాంతంలోని లచ్చగూడెం ఏరియాలో హరితహారం ద్వారా లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జోగురామన్న, జూపెల్లి కృష్ణారావు ప్రారంభిస్తున్నారు. అటవీ ప్రాంతంలో కనుమరుగైన అడవుల పునరుద్ధరణ లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు. బుధవారం లచ్చగూడెం ఏరియాలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తగూడెం డీఎస్పీ సురేందర్‌రావు, మార్కెట్‌ కమిటీ చైర్మెన్‌ భూక్య నాగేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్‌ తాటి భిక్షం, ఆత్మ కమిటీ చైర్మెన్‌ ముక్తి కృష్ణ, తహసీల్దార్‌ శ్రీనివాసులు తదితరులు పర్యటించి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య విలేకర్లతో మాట్లాడుతూ కార్యక్రమానికి టీఆర్‌ఎస్‌ శ్రేణులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలిరావాలని పిలుపు నిచ్చారు.

మోటార్‌ సైకిల్‌ ర్యాలీతో స్వాగతం

ఇల్లెందుటౌన్‌: మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని టీఆర్‌ఎస్‌ జిల్లా నాయకులు కనగాల పేరయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయంలో టీఆర్‌ఎస్‌ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గురువారం ఇల్లెందు నుంచి మోటార్‌సైకిల్‌ ర్యాలీ ద్వారా మంత్రులకు స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సిలివేరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గండె సదానందం, టీబీజీకెఎస్‌ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, మునిసిపల్‌ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నాయకులపై పోలీసు దాడులు నిలిపివేయాలి

● మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ● ఎన్డీ ఆధ్వర్యంలో ఇల్లెందులో ప్రదర్శన


ఇల్లెందులో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

ఇల్లెందుటౌన్‌: ఇల్లెందు ప్రాంతంలో న్యూడెమోక్రసీ నాయకులపై పోలీసుల దాడులు, నిర్బంధ చర్యలను నిలిపివేయాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్‌ చేశారు. బుధవారం ఇల్లెందులో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్బంధాలను నిరసిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్‌ సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో గిరిజన గ్రామాలపై వారం రోజులుగా పోలీసులు దాడులుచేసి ఎన్డీ కార్యకర్తల ఇళ్లల్లో సోదాలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ, జడ సీతారామయ్య, నాయినిరాజు, తుపాకుల నాగేశ్వర్‌రావు, వై. సావిత్రి, ఏ. కిరణ్‌, ఆర్‌.బోస్‌, డీ. ప్రసద్‌, అజయ్‌, కోండ్రు భద్రయ్య, ఎస్‌కే. జలీల్‌ పాష, బొర్ర వెంకన్న, భాస్కర్‌, సారంగపాణి, యాకూబ్‌షావలీ, సర్పంచ్‌లు సరోజన, కల్తీ సుభద్ర, రాము, బీంజి, కాంతారావు, మోకాళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కమిటీల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

వ్యవసాయశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ఇల్లెందుటౌన్‌: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టనున్న రైతు కమిటీల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక క్యాంప్‌ కార్యాలయంలో ఇల్లెందు నియోజకవర్గస్థాయి వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్‌ రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు రైతులకు అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కమిటీల ద్వారా పథకాలు రైతులకు అందేలా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు ఆధునిక పద్ధతులు అవలంభించాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, ఇల్లెందు ఏడీఏ వాసవిరాణి, పలు మండలాల జెడ్పీటీసీ సభ్యులు, గ్రంథాలయ చైర్మన్‌ దిండిగాల రాజేందర్‌ మండలాల ఏఈవోలు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు తగ్గించాలని

వ్యాపారుల వినతి

ఇల్లెందుటౌన్‌: ఇల్లెందు మునిసిపాలిటీ అధికారులు పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్‌ చేస్తూ బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, మునిసిపల్‌ కమిషనర్‌ ఎం. రవిబాబులకు వ్యాపారులు వినతి పత్రాలు సమర్పించారు. ఆంబజార్‌, మెయిన్‌రోడ్‌, 13వ నెంబర్‌బస్తీ తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయానికి తరలివెళ్లి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వ్యాపారులు సుదర్శన్‌, భాస్కర్‌, బాలకృష్ణ, రవి, మోహన్‌, రమాకాంతం, రత్నాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇల్లెందులో విద్యాసంస్థల బంద్‌

మంత్రుల పర్యటనను నిరసిస్తూ విద్యార్థి సంఘాల నిర్ణయం

జేఏసీ నాయకులపై టీఆర్‌ఎస్వీ నేత దాడి

ఇల్లెందుటౌన్‌: విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర మంత్రులు పర్యటనలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఇల్లెందులో విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు నిచ్చాయి. ఈ మేరకు బుధవారం ఇల్లెందులోని పలు విద్యాసంస్థల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాకతీయ పాఠశాల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు, టీఆర్‌ఎస్వీ నేతల నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనకు పూనుకుంటున్న తమపై అధికార టీఆర్‌ఎస్వీ నాయకులు పడిదల నవీన్‌ ఆధ్వర్యంలో పలువురు దాడులకు పూనుకున్నారని ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యు, ఏఐఎస్‌ఎఫ్‌, పీడీఎస్‌యు నాయకులు ఆరోపించారు. ఇల్లెందు సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పృథ్వీ, హరికృష్ణ, సాంబ, హరిష్‌గౌడ్‌ మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా పనిచేస్తున్న తమపై దాడులకు పూనుకోవడం సరికాదన్నారు. టీఆర్‌ఎస్వీ నాయకుడు నవీన్‌ అకారణంగా దాడిచేసి గాయపర్చాడని వివరించారు. దాడులకు పూనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. నేడు ఇల్లెందులో జరగబోయే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు చదువుతోపాటు

క్రీడల్లోనూ రాణించాలి

ఇల్లెందు: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్‌. నిర్మలరాణి ఉద్బోధించారు. బుధవారం జేకే కాలనీ క్రీడా మైదానంలో మండలస్థాయి అంతర్‌ పాఠశాలల క్రీడోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో క్రీడల ఆర్గనైజింగ్‌ కార్యదర్శి బీ. సక్రాం, కన్వీనర్‌ టీ. వెంకటరమణ, యూటీఎఫ్‌ జిల్లా కార్యదర్శి రాందాస్‌, వ్యాయామోపాధ్యాయులు వీరభద్రయ్య, సోమ్లు, హర్ష, మోహన్‌రావు, సంపత్‌, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్‌, ఖోఖో, అథ్లెటిక్స్‌ విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా క్రీడలు నిర్వహించారు.

'ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాలి'


జీవాలను అందజేస్తున్న దృశ్యం

ఇల్లెందురూరల్‌: సారా పునరావాస పథకం కింద మండలంలోని పలువురు లబ్ధిదారులకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎక్సైజ్‌ అండ్‌ ప్రొహిబిషన్‌ సీఐ వేమ రాజశేఖర్‌ మేకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కనకదుర్గ, సుదిమళ్ల సర్పంచ్‌ చీమల నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి షర్మిల, మండల కో ఆప్షన్‌ సభ్యులు జానీ, ఐకేపీ ఏపీఎం దుర్గారావు, పశువైద్యురాలు కార్తీక, ఎక్సైజ్‌ ఎస్‌ఐ రాజేందర్‌, రజాలి, జానీపాష, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు చేయాలని ఆందోళన


సింగరేణి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం

ఇల్లెందుటౌన్‌: ఇల్లెందు నుంచి కారేపల్లి వెళ్లే రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌ చేస్తూ బుధవారం బైపాస్‌ రోడ్డుపై ఆటోడ్రైవర్లు ఆందోళనకు పూనుకున్నారు. ఇల్లెందు నుంచి కారేపల్లి వెళ్లే రహదారి ఓసీ సమీపంలో బురదమయంగా ఉండటంతోపాటు రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని నిరంతరం ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆటో డ్రైవర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన సుమారు 3 గంటలపాటు జరగడంతో ఇల్లెందు నుంచి కారేపల్లి వెళ్లే వాహనాలతోపాటు బొగ్గు రవాణా చేసే లారీలు నిలిచిపోయాయి. ఆందోళన సమాచారం అందుకున్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆందోళన వద్దకు వెళ్లి ఆటో డ్రైవర్లతో చర్చలు జరిపారు. సింగరేణి అధికారులతో సైతం మాట్లాడి 10 రోజుల్లో పూర్తిస్థాయి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండలానికి చెందిన సర్పంచ్‌లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

'సీపీఎస్‌ విధానాన్ని రద్దు చేయాలి'

ఇల్లెందురూరల్‌: కాంట్రిబ్యూషన్‌ పెన్షన్‌ స్కీం(సీపీఎస్‌) విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్‌ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు కామిశెట్టి దుర్గారావు, ఖాజ, షర్మిలబేగం, పార్వతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఒకటిన చైతన్య సదస్సు

ఇల్లెందురూరల్‌: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సెప్టెంబరు ఒకటిన స్నేహ డిగ్రీ కళాశాలలో యువతకు చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్రం జిల్లా యూత్‌ కో ఆర్డినేటర్‌ రాజశేఖర్‌, భానోదయం యువజన సంఘం అధ్యక్షుడు నాళ్ల భానుచందర్‌, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఆవునూరి గణేష్‌ తెలిపారు.